ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 19, సెప్టెంబర్ 2026 16 పేజీలు


సీఎస్‌లో...

# ఎస్ఐఆర్ హియరింగ్‌కు వేగం

**ఓటర్ల ధ్రువపత్రాలపై కలెక్టర్ ఫోకస్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటు కోల్పోయిన వారికి జారీ చేసిన నోటీసులపై

# క్రీడల ప్రోత్సాహానికి.. నిధులు



**మైదానాలు లేని పాఠశాలలకు కోత**

- ఒకే విడతలో నిధులు విడుదల
- విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే క్రీడల్లో రాణించేలా చర్యలు
- వ్యాయామ పరికరాల కొనుగోలుకు నిధుల వినియోగం
- క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** పాఠశాల స్థాయిలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలి. క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి. పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సైతం విద్యార్థులు క్రీడల్లో రాణించాలంటే ముందుగా పాఠశాల స్థాయిలో పునాది ఉండాలి. క్రీడా నైపుణ్యాలు పెంచుకోవాలి. తద్వారా వివిధ స్థాయిలకు క్రీడల్లో ఎదిగే అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తుంది.

విద్యలో విద్యార్థులు రాణించేలా చర్యలు తీసుకోవడంతో పాటు క్రీడల్లో సైతం నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు వ్యాయామ విద్యపై కూడా ఫోకస్ పెట్టింది. ప్రత్యేక వ్యాయామ పీరియడ్స్ కేటాయించి క్రీడల్లో విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించేలా నేర్పుతున్నారు. దీంతో విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య కార్యక్రమాల నిర్వహణకు విద్యార్థులను ఆటల్లో ప్రోత్సహించేందుకు గాను నిధులు మంజూరు చేశారు. సదరునిధులతో క్రీడా వ్యాయామ పరికరాలు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది.

2వ పేజీలో...



# వర్షాభావం ఎఫెక్ట్

- నిండని పాపకొల్లు "దండాలచెరువు"
- బీడు భూమిగా మారిన ఆయకట్టు
- వరి సాగుపై రైతుల ఆశలు గల్లంతు


సీఎస్‌లో...

# ఏసిబికి చిక్కిన హాస్టల్ సబార్డినేట్

- వంట మనిషి జీతం బిల్లు చెయ్యాడానికి 20 వేలు లంచం డిమాండ్
- ఏసిబిని ఆశ్రయించిన భాధితురాలు
- 14 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ పట్టుకున్న ఏసిబి బృందం
- వివరాలు వెల్లడించిన డిఎస్పీ వై.రమేష్

చర్ల, సెప్టెంబరు 18,(ప్రభాతవార్త)


16లో...

# క్యూలకు గుడ్‌బై.. ఫోన్‌లోనే కరెంట్ బిల్లు!

**గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎం, భీమ్ ద్వారా నిమిషాల్లో చెల్లింపు**

# సత్తుపల్లి ఓసీ3 బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

**సత్తుపల్లి జీఎం కార్యాలయానికి అన్ని విభాగాలను ఏర్పాటు చేయాలి**

**అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా**


సీఎస్‌లో...


సీఎస్‌లో...

# వర్షపు నీటి సంరక్షణకు రైతులు ఫార్మ్ పాండ్లు నిర్మించుకోవాలి

**జలసిరి పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

## క్రీడల ప్రోత్సాహానికి నిధులు

### మొదటి పేజీ తరువాయి..

క్రీడా మైదానాల్లో క్రీడా పరికరాలను ఏర్పాటుకు వినియోగించుకోవచ్చు. గత సంవత్సరం రెండు విడతలుగా నిధులు మంజూరు కాగా ఈ సంవత్సరం ఒకే విడత నిధులు మంజూరు చేశారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల యాజమాన్యాలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, జూనియర్ కళాశాలకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదిమంది విద్యార్థుల సంఖ్యకు లోపు ఉన్న పాఠశాలలు, పీఎం శ్రీ పాఠశాలలకు నిధులు కేటాయించలేదు. అంతేకాకుండా మైదానాలు లేని పాఠశాలలకు నిధుల కేటాయింపులో కోత విధించారు. ప్రాథమిక పాఠశాలలకు మైదానాలు ఉంటే ఐదు వేల రూపాయలు, మైదానాలు లేని పాఠశాలలకు 4000 వేలు , ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో మైదానాలు ఉన్నవాటికి 10 వేలు, మైదానాలు లేని వాటికి 7,000 వేల రూపాయలు, ఇంటర్ కళాశాలలో మైదానాలు ఉంటే 25000 వేలు, మైదానాలు లేని వాటికి 15000 రూపాయల చొప్పున నిధులు కేటాయించారు.

ఇది ఇలా ఉండగా ప్రభుత్వము పాఠశాల స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కప్ తో పాటు పలు రకాల క్రీడలను మండల స్థాయిలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేసి ఆ తర్వాత రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక చేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. క్రీడా సామాగ్రిని కూడా సరిపడా సమకూర్చుకొని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. క్రీడా పీరియడ్స్ కేటాయిస్తూ టి ఈ టి లను, ఫిజికల్ డైరెక్టర్లను నియమించి వారితో విద్యార్థులంతా క్రీడలు ఆడేలా, నేర్చుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారు.

# నరకయాతనగా భద్రాచలం, వెంకటాపురం రహదారి

**స్థానిక ఎమ్మెల్యే వైఖరి పై నిరసిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 18)**

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకే అధికార పార్టీలోకి వెళ్తున్నానిధుల వరదతో ఏజెన్సీ రూపురేఖలు మారుస్తా అంటూ గులాబీ గూడు వదిలి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాటలు నీటిమూటలుగానే మిగిలాయనీ పార్టీ మారినా నియోజకవర్గ రాత మారకపోగా ఎమ్మెల్యే సొంత సామ్రాజ్య విస్తరణ వ్యక్తిగత ఆర్థిక ఉన్నతే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారంటూ భద్రాచలం డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణలు దుయ్యబట్టారు నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు ఈ ఆందోళనల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే తీరును తీవ్రస్థాయిలో ఎండగట్టారు నియోజకవర్గంలో భద్రాచలం నుంచి వాజేడు వరకు విస్తరించిన ప్రధాన రహదారి కనీస మరమ్మతులకు నోచుకోక గుంతలమయంగా మారిందని అత్యవసర వైద్యం కోసం రోగులను, గర్భిణులను తరలించాలన్నా వాహనాలు నడవలేని దుస్థితి నెలకొని నిత్యం వేలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నా



స్థానిక శాసనసభ్యుడికి చీమ కుట్టినట్లయినా లేదనివారు మండిపడ్డారు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా కాకుండా కమీషన్ల వసూలు అడ్డాగా మారిందని ఆరోపించారు ఎమ్మెల్యే అనుచరులు,ల పీఏలు కాంట్రాక్టర్ల వద్ద నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారని ఎమ్మెల్యే అండదండలతోనే ఈ దోపిడీ మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని ధ్వజమెత్తారువిచ్చలవిడిగా ఇసుక మాఫియా సాగుతుందని గోదావరి తీరంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోందని ఎమ్మెల్యే సొంత ఏజెంట్లను రంగంలోకి దించి అక్రమ సంపాదనకు తెరలేపారని విమర్శించారు నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న భారీ ఇసుక లారీల వల్ల అంతర్గత రోడ్లు ధ్వంసమై ట్రాఫిక్ సమస్యలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఏజెన్సీ అన్నదాతల జీవనాడి అయిన తాలిపేరు ప్రాజెక్టు నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది గేట్ల నిర్వహణ కాలువల మరమ్మతులను గాలికొదిలేయడంతో చివరి ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నా ఎమ్మెల్యే నిర్లిప్తత వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారుపార్టీ మారితే గ్రామాలు బాగుపడతాయని, కోట్లాది రూపాయల నిధులు వస్తాయని నమ్మిన ప్రజలకు నిరాశే మిగిలిందని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు నియోజకవర్గ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారగా ఎమ్మెల్యే పరివారం మాత్రమే ఆర్థికంగా బలపడుతోందని మండిపడ్డారు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి స్వలాభమే పరమావధిగా పనిచేస్తున్న ప్రజాప్రతినిధికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు

ఈ ధర్నా కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పార్టీ కన్వీనర్ కో కన్వీనర్ కనితి రాముడు ఎండి జానీ పాషా పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెంచిన ఘనత బీఆర్ఎస్ దేకెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆళ్లపల్లి 18 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత బీఆర్ఎస్ నేత కేసీఆర్ దేనని మాజీ ఎంపీపీ కొండ్రు మంచి భార్గవి, మాజీ జెడ్పీటీసీ కొమరం హనుమంతరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, 6 శాతం ఉన్న రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు అందించిన సంక్షేమ పథకాలపై వారు మాట్లాడుతూ గిరిజనులకు విద్యా, ఉద్యోగ అవకాశాలు పెంచాలనే లక్ష ్యంతో 6 శాతం ఉన్న రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దేనని, అలాగే కేసీఆర్ పదేళ్ల పాలనలో గిరిజన తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా జిల్లాలు, మండలాలు, గ్రామాలు, తండాలను గ్రామపంచాయతీలుగా గిరిజనులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గురుకులాలు, వసతిగృహాల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, భోజన సదుపాయాలు అందించామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యను పరిష్కరించి గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, గిరిజన యువత, కుటుంబాలకు స్వయం ఉపాధి, సర్వతోముఖాభివృద్ధి కోసం ట్రైకార్ ద్వారా వివిధ కార్యక్రమాలు అమలు చేశామని, గిరిజన అభివృద్ధి అంటే కేవలం రిజర్వేషన్లు మాత్రమే కాదని, భూమి హక్కు, భూమికి నీరు, రైతుకు ఆర్థిక సహాయం, యువతకు ఉపాధి, పిల్లలకు నాణ్యమైన విద్య అందించినప్పుడే గిరిజన సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా గిరిజనులకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరు సర్పంచ్ ఈసం రుక్మిణి, ఆళ్లపల్లి ఉపసర్పంచ్ ఆరిఫ్ ఆదామ్, రాయపాడు ఉపసర్పంచ్ పూసం నాగేష్, నడిమిగూడెం మాజీ సర్పంచ్ కొమరం నరసింహారావు, మండల నాయకులు ప్రసాద్, రఘుపతి నరసింహారావు, కొమరం వెంకటకృష్ణ, తాళ్లపల్లి ఎల్లగౌడ్, జార భాస్కర్, కల్తి నాగేష్, గోగ్గల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో దుమ్ముగూడెం పి హెచ్ సి వైద్య సిబ్బంది**

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 18)**

దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో డాక్టర్ రుక్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లచ్చిగూడెం కే నారాయణ రావుపేట బాలురు వసతి గృహంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు లచ్చి గూడెం గ్రామంలో 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఐదుగురుకు జ్వర పీడితలు గుర్తించి మలేరియా పరీక్షలు నిర్వహించి వారికి సాధారణ జ్వరముగా గుర్తించి మందులు పంపిణీ చేశారు



డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు వైద్యాధికారి వివరించడం జరిగింది

**కే నారాయణ రావు పేట వసతి గృహంలో వైద్య శిబిరం**

విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులకు అవసరమైన చికిత్స అందించారు. విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత సమతుల్య ఆహారం పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు తడి బట్టలు ధరించకుండా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం వసతి గృహంలోని వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల పరిశుభ్రత వంటగది శుభ్రత ఆహార భద్రతకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ టి బాబురావు హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య ఎం టి ఎస్ రామకృష్ణ ఏ ఎన్ ఎం రామలక్ష్మి ఎం ఎల్ హెచ్ పి సుప్రియ ఆశాలు పాల్గొన్నారు

# ఐకెపి , బ్యాంకు అధికారుల పంతానికి మహిళ మృతి..

**పింఛన్ డబ్బులు తో జీవనం కొనసాగిస్తున్న మహిళకు షరతులు.. మందులకు డబ్బు లేక బ్యాంకు చుట్ట తిరగలేక ప్రాణాలు కోల్పోయిన దుస్థితి.... . మహిళా మృతదేహంతో బ్యాంకు ముందు ధర్నాకు ప్రయత్నం . .. బ్యాంక్ అధికారులే కారణం అంటున్న కుటుంబీకులు...**

చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 18

వేల కోట్లు అప్పులు తీసుకొని బ్యాంకర్లకు కుచ్చుటోపి పెడుతున్న బడా బాబులను ఏమి చేయలేరు కానీ... నిరుపేదలైన మహిళలకు గ్రూపులో ఉన్న పాపానికి పెన్షన్ డబ్బులు ఇవ్వకుండా గత మూడు నెలల నుంచి అకౌంట్ హోల్‌లో పెట్టడంతో చివరకు మందులు కొనుగోలు చేసుకోలేక ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. అప్పు తీసుకున్న మహిళలను ముక్కు పిండి అప్పు వసూలు చేయాల్సింది పోయి అసలు అప్పు తీసుకోకుండా గ్రూపులో ఉన్న దానికి పెన్షన్ డబ్బులు రాకుండా హోల్డ్‌లో పెట్టి మహిళను చిత్రహింసలకు గురి చేశారని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఒకపక్క ఐకెపి సిబ్బంది మరోపక్క బ్యాంకర్ల దాష్టికంతో మహిళ మృతి చెందిన ఘోరమైన ఘటన అందరూ కళ్ళల్లో కన్నీరు పెట్టించినది. వివరాల్లోకి వెళ్తే లచ్చగూడెం గ్రామంలో పది మంది మహిళలు కలిసి ద్వాక్రా సంఘం గా ఏర్పాటై పొదుపు కట్టుకుంటున్నారు. దీంతో బ్యాంకు లింకేజీ ద్వారా లోన్ తీసుకున్నారు ఆ గ్రూపులో కర్రీ అనసూర్యమ్మ 55 అనే మృతి చెందిన మహిళ కూడా ఉంది. గ్రూప్ సభ్యులు లింకేజీ లోను తీసుకునేటప్పుడు సదరు అనసూర్య తనకు లోన్ వద్దని పొదుపు మాత్రమే కట్టుకుంటానని ప్రతి నెల 100 రూపాయలు బ్యాంకులో ఆగ్రూప్ సభ్యులతో పాటు కట్టుకుంటుంది. మిగిలిన 9 మంది బ్యాంకు లింకేజీ ద్వారా లోన్ తీసుకొని కొంతకాలం కట్టి, గత ఆరు నెలల నుండి లోన్ కట్టకపోవడంతో ఐకెపి వివో ఏ, షేక్ కృష్ణవేణి ,, బ్యాంకు సిబ్బంది ఆ యొక్క గ్రూపును డిపాల్ట్ చేసి హోల్ లో పెట్టడం జరిగిందన్నారు. గ్రూపులో ఉన్న పది మంది సభ్యుల యొక్క పర్సనల్ అకౌంట్ లో ఉన్న డబ్బులు తీసుకోకుండా ఎటువంటి డబ్బులు తీసుకొనుటువంటి అనుసూర్య పై షరతులు విధించి ఆ గ్రూపు మొత్తం సభ్యుల నగదు లావా దేవీలను నిలిపివేశారు. దీంతో లోన్ తీసుకోకుండా ఉన్న ద్వాక్రా మహిళ అయినటువంటి అనసూర్యమ్మ కేవలం పింఛన్ మీదనే ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తూ ఉంది. ఎలాంటి అప్పు తీసుకోకుండా ఆమె యొక్క నగదు లావాదేవీలను నిలిపివేయడంతో ఆమె అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. ఏం చేయాలో తెలియక చాలాసార్లు బ్యాంకు చుట్టూ తిరిగి ఊళ్లో పెద్ద మనుషుల దగ్గరకు కూడా వెళ్ళింది. అదే గ్రామానికి చెందిన మల్లయ్య ను తీసుకొని వచ్చి బ్యాంకు మేనేజర్ ను కలవడం జరిగింది. అప్పుడు మేనేజర్ గ్రామంలో ఉన్న వివోఏ కృష్ణవేణి దగ్గరికి వెళ్లి తీర్మానం చేసి తీసుకొని రా అప్పుడు నీ అకౌంట్ హోల్‌లో నుంచి తీస్తాను, నువ్వు నగదు తీసుకోవచ్చు అని పెద్ద మనిషి సమక్షంలో మేనేజర్ తెలియపరిచారు. వచ్చిన పెద్ద మనిషి వివో ఏ కృష్ణవేణి చరవాణిలో మాట్లాడుతూ తీర్మానం చేసి ఇవ్వు ఆమె పింఛన్ తీసుకుంటాది అనడంతో వివో ఏ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిందన్నారు. దీంతో ఆ యొక్క ద్వాక్రా మహిళ ఏం చేయాలో తెలియక దిక్కు తోచని సంస్థితిలో పింఛనే ఆధారం చేసుకుని బతుకుతున్నా తనకు మందులకు డబ్బులు లేక ఆరోగ్యం క్షీణించిపోయి తిరుగుతూ తిరుగుతూ శుక్రవారం ఉదయం ఒక్క సారిగా కుప్ప కూలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో మృతురాలు బంధువులు మృత దేహంతో బ్యాంక్ ఎదుట ధర్నాకు ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై జి. నరేష్ బ్యాంక్ దగ్గరకు చేరుకొని బాధితులను అడ్డుకొని సమస్య పరిష్కరించే మార్గంలో మేనేజర్‌తో మాట్లాడి మృతురాలు యొక్క బ్యాంక్ అకౌంట్ నగదు లావాదేవీల యొక్క స్టేట్మెంట్ తీయించారు. ఆమె ఉన్నటువంటి గ్రూప్ సభ్యులు యొక్క లావాదేవీల వివరాలు సేకరించారు దీంతో ఆ గ్రూప్ యొక్క నగదు లావాదేవీలను గత మూడు నెలలుగా నిలిపివేయడం జరిగిందని హోల్డ్‌లో పెట్టామని మేనేజర్ తెలిపారు. మృతురాలు కోడలు కర్రీ రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జి నరేష్ కేసు నమోదు చేశారుజ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించారు





# కెసిఆర్ హయాంలో జరిగిన భూ అక్రమలపై ప్రభుత్వం సీరియస్

**డిసిసి అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్**

తల్లాడ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

కెసిఆర్ హయంలో పది సంవత్సరాలు పాటు జరిగిన భూ అక్రములపై రేవంత్ ప్రభుత్వం సీరియస్ గా ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీతి సత్యనారాయణ గౌడ్ వెల్లడించారు శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మీరు నిధులు నియమకాల పేరుతో అధికారులకు వచ్చి వందల ఎకరాల భూములు ఆక్రమించుకొని ఉద్యమాన్ని బలోపేతం చేసిన నాయకులు కార్యకర్తలకు కుంట స్థలం కూడా ఇవ్వలేదని ఆరోపించారు ఒక్కో కుటుంబానికి వందల ఎకరాలు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు చేసిన తప్పును



ఒప్పుకోవాల్సింది పోయి దొంగే దొంగ అన్నట్లుగా కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాడు మిగులు బడ్జెట్ ఉండగా 10 ఏళ్లలో లక్ష కోట్లకు పైగా అప్పులు చేసి ప్రజలపై భారం మోపి వేలకోట్లు మాత్రం వెనకేసుకున్నారని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేస్తున్న సంక్షేమ పథకాలను అభినందించాల్సింది పోయి ప్రజల్ని రెచ్చగొట్టే స్థాయిలో కెసిఆర్ కుటుంబం వ్యవహరిస్తుందని ఫామ్ హౌస్ లో కుంభకోణంలో అంత జైలుకెళ్లే పరిస్థితి నెలకొందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి గోవిందు శ్రీనివాసరావు దుండేటి వీరారెడ్డి పైడిపల్లి రవి తుమ్మలపల్లి రమేష్ మర్సకట్ల బాబురావు ఏరి నరసింహారావు పైడిపల్లి జగన్ బి అంజయ్య తాళ్ల జోసెఫ్ వెంకట్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిల్లుపాడు నూతనకల్లో అన్నదానం

తల్లాడ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

వినాయకుడి పండుగను పురస్కరించుకొని బిల్లుపాడు నూతనకల్ గ్రామాల్లో అన్నదానం నిర్వహించారు బిల్లుపాడు లో ఒడియా రాజుల కాలనీలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్, సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి ప్రారంభించారు నూతనకల్లో



మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అడపా అనిల్, నాయుడు శ్రీను, శెట్టిపల్లి లక్ష్మణరావు బత్తుల రాందాస్ సీఎం లక్ష్మయ్య జక్కంపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రామనుజపురంలో విఘ్నేశ్వరుని అన్నదానం

**శాలిగౌరారం, సెప్టెంబర్ 18 (ప్రభాత వార్త)**శాలిగౌరారం మండలంలోని రామనుజపురం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామంలోని మెయిన్ రోడ్డు పై ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుని సన్నిధిలో భక్తులు, నిర్వాహకులు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదానాన్ని చేపట్టారు. విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారులు, మహిళలు, యువకులు, వృద్ధులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పెంటయ్య ఆకస్మిక మృతి

కొణిజర్ల సెప్టెంబర్ 18 ప్రభాత వార్త:



మండల పరిధిలో చిన్న మునగాల గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు సానుభూతి పరుడు కామ్రేడ్ గుడిమల్ల పెంటయ్య (వయసు 90) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. పెంటయ్య కు 9 మంది సంతానం ఐదుగురు కుమారులు నలుగురు కూతుర్లు. విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) వైరా డివిజన్ నాయకత్వం చిన్నమునగాల చేరుకొని పెంటయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ముందుగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, డివిజన్ కమిటీ మెంబర్ బోయినపల్లి శ్రీనివాసరావు, స్థానిక చిన్న మునగాల గ్రామ శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు చింతనిప్పు నరసింహారావు మృతదేహం పై ఎర్ర జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. పెంటయ్య కడదాకా సిపిఐ(ఎం) పార్టీలో కొనసాగుతూ పార్టీ కార్యక్రమాల్లో విధిగా పాల్గొంటూ ఉండేవాడు. బహుశా ఉమ్మడి రాష్ట్రంలో గాని తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత తను ప్రతి బహిరంగ సభలో తప్పకుండా పాల్గొన్నారు. గ్రామ నాయకత్వాన్ని పార్టీ నాయకులు యొక్క బాగోగులు గురించి నిరంతరం అడిగి తెలుసుకుంటూ ఉండేవాడు. పార్టీ ఎడల ప్రేమ నాయకుల పట్ల గౌరవాన్ని కలిగినటువంటి వ్యక్తి పెంటయ్య అని కొనియాడారు. కార్యక్రమంలో చెరుకుమల్లి పురుషోత్తం, చెరుకుమల్లి రాధ, గుడిమల్ల దానేష్, పాపగంటి ఆశీర్వాదం, చెరుకుమల్లి మోహన్ రావు, కంపసాటి కరుణాకర్, చింతనిప్పు శ్రీనివాసరావు, పాపగంటి కోటేశ్వరరావు, గుడిమల్ల రూబేను పాల్గొన్నారు.

## విద్యుత్ఘాతానికి గురై రైతు మృతి

మధిర సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



పొలంలో పనులు చేసుకుంటూ పంటకు నీరు పెట్టేందుకు విద్యుత్ మోటార్ వద్దకు వెళ్లి స్విచ్ వేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ కు గురై మండల పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన కూరాకుల అంజన్ బాబు( 33) శుక్రవారం మృతి చెందారు. తన అన్నతో కలిసి గ్రామంలో వీరు కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్న పొలంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి గురై కింద పడిపోయిన తమ్ముడు ని హుటాహుటిన స్థానిక రైతులు గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరీక్షించిన వైద్యులు అంజన్ బాబు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. చిన్ననాటి నుండి కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించే బాధ్యతలు పంచుకున్నాడు. కుటుంబంలో చిన్నవాడైన అందరితో కలిసి మెలిసి ఉండే అంజన్ బాబు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడంతో వారి కుటుంబంలో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధిర పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ హెచ్ ఓ దోమల రమేష్ తోపాటు ఎస్సై కిషోర్ కుమార్ సంఘటన స్థలంలో పంచ నామా నిర్వహించారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కల్లూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవా ర్త



కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామానికి చెందిన బొల్లిపోగు గురవయ్య (44) వ్యక్తి గత వారం రోజులు క్రితం అదే గ్రామంలో ఆటో మరియు ద్విచక్ర వాహనం జరిగిన ప్రమాదంలో గాయపడటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు .వైద్యం పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు. భౌతిక దేహమును కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఆయన మృతి పట్ల దళిత కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలోని సర్పంచ్, ప్రజాప్రతినిధులు పాలకవర్గం, మండల పలువురు ప్రముఖులు గురవయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబానికి ఓదార్పును ధైర్యాన్నిచ్చి నివాళులర్పించారు.




# క్రీడల్లోనూ రాణించాలి

**భద్రాచలం, సెప్టెంబర్ 18(ప్రభాతవార్త):** విద్యతో పాటు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, సమాజంపై ఉందని ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని గురుకులం జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో 70వ మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు నూతన సాంకేతికతను సక్రమంగా వినియోగించుకుని మంచి సమాజ నిర్మాణంలో



భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని ఆకాంక్షి ంచారు. ఏజెన్సీ ప్రాంతానికి అన్ని రంగాల్లో ప్రత్యేకత ఉందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎంఈవో బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు బలమైన పునాది కోసం ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. విద్యతో పాటు క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు పాఠశాల, మండల, జోనల్ స్థాయిలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఐటీడీఏ పాఠశాలలకు చెందిన విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్.వెంకటేశ్వర్లు, రామచందర్‌రావు, రాజా శ్రీనివాసరావు, హేమలత పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.వి.రమణతో పాటు పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో వాక్‌ఇన్ అడ్మిషన్లు

### సెప్టెంబర్ 22 వరకు దరఖాస్తులకు అవకాశం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ ప్రభుత్వ ఆర్ఐటీఐ, ఏటీసీలో ఎన్‌సీవీటీ విధానంలో వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి వాక్‌ఇన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ప్రతిరోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కౌన్సెలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని, ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, టీసీ తదితర ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. సీట్లను మెరిట్ ప్రాతిపదికన కేటాయిస్తామని తెలిపారు.

## ముంపు మండలాల్లో కోర్టులు ఏర్పాటు చేయాలి

**భద్రాచలం, సెప్టెంబర్ 18(ప్రభాత వార్త):**



ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ముంపు మండలాల్లో న్యాయ సేవలను ప్రజలకు చేరువ చేయాలని శుక్రవారం భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు న్యాయమూర్తులను కోరారు. అమరావతిలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జయసూర్య, జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి, జస్టిస్ ఎన్. హరినాథ్‌లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఎటపాక లేదా చింతూరు కేంద్రంగా శాశ్వత జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు వారానికి రెండుసార్లు క్యాంపు కోర్టు నిర్వహించాలని కోరారు. చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, ఎటపాక ప్రజలు రంపచోడం కోర్టుకు 160 కి.మీ.కుపైగా ప్రయాణించాల్సి వస్తోందని వివరించారు. ఏలూరు జిల్లా కుక్కునూరు కేంద్రంగా కూడా క్యాంపు కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. కుక్కునూరు, వేలేరుపాడు ప్రజలు జంగారెడ్డిగూడెం కోర్టుకు 90 నుంచి 130 కి.మీ. ప్రయాణించాల్సి వస్తోందన్నారు. ఈ పరిధిలో 900కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసను జస్టిస్ ఎన్. హరినాథ్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ధనసరి నాగమణి

**భద్రాచలం, సెప్టెంబర్ 18(ప్రభాత వార్త):**

భద్రాచలంలోని బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీమతి ధనసరి నాగమణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన శ్రీమతి భవాని నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ధనసరి నాగమణి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీఓ ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ నాగమణిని కలిసి అభినందనలు తెలిపారు. కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని పలువురు ఆకాంక్షి ంచారు.



## వారం రోజుల్లో గిరిజన విద్యార్థులకు యూనిఫాం

**భద్రాచలం, సెప్టెంబర్ 18(ప్రభాత వార్త):**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఈ నెల 25లోగా యూనిఫాం అందించాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశించారు. యూనిఫాం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే ఏటీడీవోలు, హెచ్ఎంలు, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఏపీఎంలు, స్వయం సహాయక సంఘాల మహిళల సహకారంతో యూనిఫాం కుట్టించి త్వరితగతిన పంపిణీ చేయాలని సూచించారు. ఏటీడీవోలు, హెచ్చంలు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతరం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. రిలీవ్ అయిన ఉపాధ్యాయులు వెంటనే విధుల్లో చేరాలని, చేరని వారికి వేతన నిలుపుదల చేయాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మెనూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. విద్యార్థులు రాత్రివేళ బయటకు వెళ్లకుండా చూడాలని, అనారోగ్యానికి గురైతే వెంటనే పీహెచ్‌సీకి తరలించాలని ఆదేశించారు. ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందేలా మీసేవ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా ఉద్దీపకం, వారధి వర్క్‌బుక్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని రాహుల్ ఆదేశించారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించాలి

### ఎస్సై మేడా ప్రసాద్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు-రెడ్డిపాలెం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఎస్సై మేడా ప్రసాద్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ రంగు ప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎస్సై మేడా ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎస్సై అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మేడా ప్రసాద్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమంలో భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా దోమల లాలయ్య

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బూర్గంపహాడ్ మండల ఉపాధ్యక్షుడిగా పినపాక పట్టీనగర్ గ్రామానికి చెందిన దోమల లాలయ్యను నియమించినట్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేసుపాక రాజేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా, పార్టీ కార్యకర్తగా గత ఎన్నికల్లో చురుకుగా పనిచేసిన లాలయ్య సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లాలయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేసుపాక రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో బూర్గంపహాడ్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని లాలయ్య పేర్కొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 18)**



తెలంగాణా రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 6శాతం నుండి 10శాతం వరకు రిజర్వేషన్ ను పెంచి అమలు చేసి నేటికి 4 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా దుమ్ముగూడెం లక్ష్మీ ్మ నగరం గ్రామంలో పార్టీ గిరిజన విభాగం ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ పార్టీ మాజీ ఇంచార్జి మానె రామక్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రాన్ని సాధించి తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అదేక్రమం లో గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించడమే కాక వాటికి రైతు బంధు ఇచ్చి పోడు రైతులకు కూడా బీమా వర్తింప చేసిన మహనీయుడని కొనియాడారు గిరిజనులకు ఆర్థికంగా రాజకీయంగా విద్యా వైద్య అవకాశాలను మెరుగు పరుస్తూ వారి కోసం గత ప్రభుత్వాలు అమలు చేస్తున్న 6శాతం రిజర్వేషన్ ను 10 శాతం ను పెంచి అమలు చేసి వారి అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయటం గర్వకారణమన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు కో కన్వీనర్ జానీ పాషా మాజీ ఎంపీపీ రేసు. లక్ష్మీ ్మ నాయకులు తునికి కామేష్ అపక. వీరాజు వాగే ఖాదర్ బాబు గుండి రవి కోర్సా నరసింహారావు వాగే కృష్ణ బోడిక వెంకటేష్ తెల్లం సంజు సోడి కొండయ్య భూక్యా చంద్రశీలం చలపతి మర్మం గంగరాజు నూప సీతయ్య తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ కుటుంబం కబ్జా కోర్ ఫ్యామిలీ

**వందల ఎకరాలు కేసీఆర్ కుటుంబానికి ఎలా వచ్చాయో చెప్పాలి**

**డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆరోపణ**

ఖమ్మం సెప్టెంబర్ 18, ప్రభాత వార్త: కేసీఆర్ కుటుంబం కబ్జా కోర్ ఫ్యామిలీ అని, కెసిఆర్ కు ఆయన కుటుంబ సభ్యులకు వందల ఎకరాలు ఎలా వచ్చాయో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు .జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో



ఉండగా ధరణి ఆధారంగా ప్రభుత్వానికి చెందిన వందరాది ఎకరాల భూములను కాజేసి ఫామ్ హౌస్ లో పండుకుంటున్నారని ఆరోపించారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, సంతోష్ రావు, తదితరులు ప్రభుత్వ భూములను వందల ఎకరాలు తమ పేరు మీద బదులాయింపులు చేసుకోవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కేసీఆర్ భూ బాగోతాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా గణాంకాలతో సహా ప్రజల ముందు ఉంచారని అన్నారు. సీఎం ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం కేసీఆర్ ఫామ్ హౌస్ ప్రాంతాలలో ప్రభుత్వ భూములను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నారని, ఈ భూ బాగోతం త్వరలోనే వెల్లడి కాబోతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ నాయకునిగా చెప్పుకుంటున్న కేసీఆర్ తన కుటుంబం వందలాది ఎకరాలు ఎలా సంపాదించారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహిళా సంఘం అధ్యక్షురాలు డి. సౌజన్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త సీతారాములు, అనుబంధ సంఘ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## యువత గణపతి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం

**తెలంగాణ హాస్పిటల్ డాక్టర్ మురళి**

ఖమ్మం వైద్య విభాగం సెప్టెంబర్ 18 (ప్రభాత వార్త )



నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడిచి వారి తల్లిదండ్రులకు సహాయంగా నిలవాలని తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ మురళి అన్నారు. శుక్రవారం పాండురంగాపురం శ్రీ బాల గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు డాక్టర్ మురళిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి మాట్లాడుతూ..తను గత కొన్ని సంవత్సరాలుగా ఈ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కూడా వారికి నా సహకారం అందిస్తానని అన్నారు.గణపతి దేవుడు కరుణ తో యువత మంచి బాటలో నడవాలని, ప్రజలు తలపెట్టిన అన్ని పనులు విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో డివిజన్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని**

**పి.డి.ఎస్.యూ డిమాండ్**

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 18, ప్రభాత వార్త: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఖమ్మం లో పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని, జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షలాదిమంది పేద బడుగు బలహీన వర్గాలకు




చెందిన విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుతున్నారు. ఈ విద్యార్థులకు ప్రభుత్వం బాకీపడ్డ 8591 కోట్ల రూపాయలను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులకు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ప్రైవేట్ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్య ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్,పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే, విద్యార్థులను కార్పొరేటు కంపెనీలకు బానిసలుగా తయారు చేసే ప్రక్రియను, పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన 97 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో రద్దు చేయాలని వేలాదిమంది విద్యార్థులు రోడ్లపై శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తుంటే విద్యార్థుల పట్ల పోలీసులు నిరంకుశంగా వ్యవహరిస్తూ విద్యార్థుల గొంతు నులిపి లాటి చార్జీలకు పూనుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తక్షణమే 97 జీవోను రద్దు చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారపు రాజేశ్వర్,డి.శ్రీకాంత్, కోతాటి రానా ప్రతాప్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గోకినపల్లి మస్తాన్. రాష్ట్ర నాయకులు కే.ఝాన్సీ, ప్రిన్స్, మధ్రి మహేష్, శ్రీకాంత్ సాగర్, నరసింహ,సాయి, సికిందర్,కార్తీక్ పాల్గొన్నారు.

## రోగి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు**

**జిల్లాలో పేషంట్ సేఫ్టీ వారోత్సవాలు**

ఖమ్మం వైద్యవిభాగం,సెప్టెంబర్ 18( ప్రభాత వార్త )



రోగి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత సురక్షి తమైన వైద్య సేవలే నాణ్యమైన వైద్య సేవలకు పునాది అని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు పేర్కొన్నారు.జిల్లాలో రోగి భద్రత ( పేషంట్ సేఫ్టీ) వారోత్సవాలు ఈ నెల 14 నుండి 29 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు మరియు ఇతర ఆరోగ్య సంస్థల్లో రోగుల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోగులకు సురక్షి తమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం, వైద్య సేవల సమయంలో సంభవించే అనుకోని ప్రమాదాలను నివారించడం, భద్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది రోగి గుర్తింపు, సరైన మందుల వినియోగం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, శస్త్రచికిత్స భద్రత, సురక్షి తమైన రక్త మార్పిడి, వైద్య పరికరాల సురక్షి త వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ డి. రామారావు సూచించారు.అలాగే, ఆసుపత్రుల్లో చేతుల పరిశుభ్రత పాటించడం, బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహించడం, మందుల విషయంలో అప్రమత్తంగా ఉండటం, రోగులకు మరియు వారి సహాయకులకు అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా అందించడం ద్వారా రోగి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.ప్రతి ఆరోగ్య సంస్థలో పేషెంట్ సేఫ్టీకి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, సిబ్బందికి శిక్షణ, పోస్టర్లు/కరపత్రాల ద్వారా ప్రచారం మరియు ఇతర ఐ ఈ సి కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# గణపతి నవరాత్రుల్లో భాగంగా లక్ష్మీదేవి కి కుంకుమ అర్చన

ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 18: (ప్రభాతవార్త) ఖమ్మం నగరంలోని చందమామ అపార్ట్మెంట్ లో గణపతి నవరాత్రులలో భాగంగా శుక్రవారం నాడు మహిళలు (అందరితో) సుమారు 50 కుటుంబాల వారితో లక్ష్మీ మ్దేవికి కుంకుమా అర్చనలు వేద పండితులు గండికోట నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీ మ్ పూజ చేయడం జరిగింది. లక్ష్మీ మ్ పూజ చేయడం అంటే ఐశ్వర్యం, ధాన్య సంపద, కుటుంబ సౌభాగ్యం, సమాజ శ్రేయస్సు, ఇంకా వ్యాపార అభివృద్ధి కోసం చేస్తారని భక్తుల నమ్మకం. లక్ష్మీ మ్దేవిని ఆరాధించడం వల్ల ఇంట్లో శుభం సంపద సంతృప్తిని ఇస్తాయని భక్తుల విశ్వాసం.



# హార్వెస్ట్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**క్లాస్ సాథీ అవార్డు ప్రధానోత్సవానికి**

**క్లాస్ సాదీ సి.ఈ.ఓ. పార్లమెంట్ సభ్యుల రాక**

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 18, ప్రభాత వార్త: హార్వెస్ట్ విద్యాసంస్థ తన 25 సంవత్సరాల అద్భుతమైన ప్రస్థానాన్ని గర్వంగా జరుపుకుంటున్న రజతోత్సవ వేడుకలలో భాగంగా నేడు (సెప్టెంబర్ 19, శనివారం 2026 న) పాఠశాల ప్రాంగణంలో జరగనున్న క్లాస్ సాథీ ఛాంపియన్ షిప్ 2026 బృహత్ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి దక్షి ణ కొరియా నుండి అంతర్జాతీయ క్లాస్ సాథీ సి.ఈ.ఓ. పంకజ్ అగర్వాల్ , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి విచ్చేయుచున్నట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.దేశవ్యాప్తంగా పాఠశాలలలో ప్రతిభావంతులను అన్ని సబ్జెక్టులలో వెలికి తీసేందుకు క్లాస్ సాథీ వారు ఆన్లైన్ యాప్ ద్వారా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ నిర్వహించడం జరుగుతుందని తదనంతరం ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని వారు వివరించారు. 2026 విద్యాసంవత్సరానికి గానూ దేశవ్యాప్తంగా క్లాస్ సాథీ యాప్ను సమర్ధవంతంగా వినియోగించి 24,718 పాయింట్లతో ఆల్ఇండియా నెంబర్ వన్ గా హార్వెస్ట్ పాఠశాల నిలిచిందని, వారి అత్యుత్తమ ప్రదర్శనకు గాను బహుమతి ప్రధానోత్సవానికి క్లాస్ సాథీ సి.ఈ.ఓ. పంకజ్ అగర్వాల్ , పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి విచ్చేయనున్నట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి తెలియజేశారు. కావున విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఈ వేడుకలలో పాల్గొనవలసిందిగా హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం ఆహ్వానించడం జరిగింది.




# వెదురు పెంపకాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

## ఐడిఓసీలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు

## జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్యఅతిథిగా పాల్గొని వెదురు పెంపకం, పర్యావరణ పరిరక్షణ, వెదురు ఆధారిత ఉత్పత్తుల ప్రాధాన్యతపై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... వెదురు వేగంగా పెరిగే సహజ వనరు మాత్రమే కాకుండా పర్యావరణ



పరిరక్షణలో కీలక పాత్ర పోషించే మొక్క అని తెలిపారు. వెదురు పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు నేలకోతను నియంత్రించవచ్చని అన్నారు. ప్రకృతి వనరులను పరిరక్షి ంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు వెదురు వంటి ఉపయోగకరమైన మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వెదురును ఇళ్ల నిర్మాణం, ఫర్నిచర్, కాగితం, హస్తకళలు, అలంకరణ వస్తువులు తదితర అనేక రకాల ఉత్పత్తుల తయారీలో వినియోగిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. వెదురు ఆధారిత ఉత్పత్తులకు మార్కెట్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కళాకారులు, చేతివృత్తిదారులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ నైపుణ్యాలకు ఆధునిక సాంకేతికత, డిజైన్లను జోడించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని విజయలక్ష్మి ,మేదరి కుల సంఘ నాయకులు కొంటు శ్రీనివాస్, స్వరూప ,సింధూజ, కళావతి, రమాదేవి, పిల్లి శీను, సోమయ్య, బొల్లం శ్రీనివాస్, ప్రవల్లిక, కళాకారులు, చేతివృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

## తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ధర్నా

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:




ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఉమర్, సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజు రమేష్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావం కారణంగా పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిందని అన్నారు. దీని కారణంగా రైతులు, కూలీలు చేసేందుకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. పరిస్థితులను పరిశీలించి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, వ్యవసాయ రంగానికి 16 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. నాయకులు కూరాకుల నరసింహారావు, తెల్లం వెంకటేశ్వర్లు, కల్తి నరసరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీలో ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

## లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు

## భక్తులకు అన్నప్రసాద వితరణ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవ మండపంలో శుక్రవారం లక్ష్మీ ్మ గణపతి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని లక్ష్మీ ్మదేవిపల్లి మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు వీరు నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జోగం తారక రామారావు, కోశాధికారి ఆదాబ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీ ్మ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు లగడపాటి రమేష్‌చంద్, వట్టికొండ సాంబశివరావు, మురళి, రామకృష్ణ, గాజుల రామచందర్, వీరాచారి, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణపయ్యకు 5వ రోజు పూజలు

రుద్రంపూర్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలోని భారత్ గ్యాస్ గోడౌన్ లైన్‌లో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక మండపంలో గణపయ్యకు ఐదవ రోజు పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. క్లబ్ ఏరియా వాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా కొనసాగించేందుకు కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గణపయ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆకాంక్షి ంచారు.

# యూజీసీనెట్‌లో సత్తా చాటిన పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ స్వయంప్రతిపత్తి కళాశాల అధ్యాపకులు

పాల్వంచ, సెప్టెంబర్ 18,ప్రభాత వార్త:



పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)కు చెందిన ఇద్దరు అధ్యాపకులు యూజీసీనెట్ పరీక్షలో అర్హత సాధించి కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు. వాణిజ్య శాస్త్ర విభాగానికి చెందిన హెచ్.శ్రీనివాసరావు, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన భూక్య నరసింహారావు యూజీసీ నెట్‌లో ఉత్తీర్ణులయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.పద్మ మాట్లాడుతూ,అధ్యాపకులు యూజీసీనెట్‌లో అర్హత సాధించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.వారి విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని,బోధనతో పాటు పరిశోధన రంగంలోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.అనంతరం కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు హెచ్.శ్రీనివాసరావు, భూక్య నరసింహారావులను ఘనంగా అభినందించి,వారి భవిష్యత్ విద్యా,పరిశోధనా ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆపదలో 'అభయహస్తం' వేధింపులపై భయపడొద్దు

## ధైర్యంగా ఫిర్యాదు చేయండి

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: మహిళలు, బాలికల భద్రత, వేధింపుల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో గురువారం షీ టీమ్-భరోసా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీమ్ ఎస్ఐ రమాదేవి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రాగింగ్, టీజింగ్, బ్లాక్‌మెయిలింగ్, అసభ్యకర సందేశాలు, తప్పుడు ఫోన్‌కాల్స్, బహిరంగ ప్రదేశాల్లో వేధింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. షీ టీమ్స్ మహిళలు, బాలికలకు అండగా ఉంటాయని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లలేని వారి వద్దకే షీ టీమ్స్ చేరుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాయని చెప్పారు. ఫోన్, వాట్సాప్ తదితర మార్గాల్లోనూ ఫిర్యాదు చేసే అవకాశం ఉందని వివరించారు. పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టంతో పాటు అత్యవసర సమయంలో 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని ఎస్ఐ రమాదేవి సూచించారు. కార్యక్రమంలో భరోసా కోఆర్డినేటర్ సుమలత, ఏఎస్ఐ కస్తూరి, పీసీ రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

## అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ ధర్నా

పాల్వంచ, సెప్టెంబర్ 18,ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించి,కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మండల తహసీల్దార్ దారా ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ జిల్లా అధ్యక్షుడు కల్తీ వెంకటేశ్వర్లు,పట్టణ కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ రాములమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 376 మండలాల్లో తగినంత వర్షపాతం లేకపోవడంతో పంటల సాగు తీవ్రంగా దెబ్బతిందని తెలిపారు. వరి సాగు కూడా కేవలం 20 శాతం మాత్రమే జరిగిందని పేర్కొన్నారు.వర్షాభావం కారణంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అప్పులు, వడ్డీలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని,బోరు బావుల కింద సాగు చేస్తున్న రైతులకు రోజుకు 16 గంటల విద్యుత్ సరఫరా అందించాలని కోరారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యాప్ విధానాన్ని రద్దు చేయాలని,ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకంలో 200 పనిదినాలు కల్పించి రోజువారీ కూలీని రూ.600కు పెంచాలని డిమాండ్ చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ దారా ప్రసాద్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ జిల్లా నాయకులు హిడమ్,ప్రగతిశీల యువజన లీగ్ పట్టణ అధ్యక్షుడు లిక్కి నరేష్,బత్తుల నాగరాజు,ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఉమెన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కల్తీ రాములమ్మ,జిల్లా నాయకురాలు బి.వెంకటమ్మ,సంధ్య,రాధా,నందిని,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాలను తనిఖీ చేసిన తహసిల్దార్

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 18) దుమ్ముగూడెం మండల లక్ష్మీ ్మనగరం గ్రామంలో మీసేవ కేంద్రాలను దుమ్ముగూడెం తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా మీసేవ కేంద్రాల్లో ప్రజలకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు కూర్చునే ఏర్పాట్లు తాగునీటి సదుపాయాలు నిర్ణీత రుసుముల వివరాల ప్రదర్శన రిజిస్టర్లు పరికరాల నిర్వహణ పరిశుభ్రత వంటి కీలక అంశాలపై తగిన సూచనలను ఆయన జారీ చేశారు నిబంధనలకు విరుద్ధంగా రుసుములు వసూలు చేయడంపై ఏవైనా ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మీసేవ నిర్వాహకులను హెచ్చరించారు.

# భారీ ఎత్తున అన్న వితరణ కార్యక్రమాలు

**మధిర సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని జిలుగుమాడు, సుందరయ్య నగర్ ఆరో లైన్ లో ఏర్పాటు చేసి న నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమాల్లో చైర్పర్సన్ సామినేని సుజాత పట్టణ సీఐ దోమల రమేష్ పాల్గొని ప్రారంభించారు. జిలుగుమాడు లో కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు రజిని యన్నం యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం శుక్రవారం నిర్వహించారు. రెండు గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలు నాయకులు ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, మండల ప్రెసిడెంట్ పారుపల్లి విజయ్, టౌన్ ప్రెసిడెంట్ తలుపుల



వెంకటేశ్వర్లు, ఒకటో వార్డ్ కౌన్సిలర్ దోర్నాల శిరీష వెంకట రవి, సూర్యదేవర కోటేశ్వరరావు, కర్నాటి రామారావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సామాజిక న్యాయం లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ అడుగులు

**నూతన కమిటీ ఎన్నికలో నాయకులు**

**మధిర సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

అణగారిన వర్గాలు బడుగు బలహీన సామాజిక వర్గాల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటంలో ముందుంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కందికట్ల విజయ్ మాదిగ సునీల్ మాదిగలు పేర్కొన్నారు. శుక్రవారం మధిర మండల ఎంఆర్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికలో ..ఎం ఎస్ పి మధిర మండల అధ్యక్షుడిగా మేష పోగు ఇర్మియ మాదిగ ,కోశాధికారి వేల్పుల మోహన్ రావు మాదిగ లతోపాటు పలువురి తో కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన



విజయ్ మాదిగ సునీల్ మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగ జాతి అభ్యున్నతి కోసమే ఉద్యమం చేయలేదని సమాజంలోని అన్ని వర్గాల లోని పేదల సంక్షేమం కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరు చేయడం ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాలను నిలదీసి ఒప్పించి అనేక సంక్షేమ పథకాల అమలు కు కృషి చేసిన సంగతిని గుర్తు చేశారు. ఇదే పరంపరను భవిష్యత్తులో కూడా కొనసాగించే దిశగా జిల్లాలో అన్ని మండలాల్లో ఎమ్మార్పీఎస్ ను ఎం ఎస్పి నీ బలోపేతం చేయనున్నట్లు ఆరు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యతాయుతమైన లక్ష్యం కోసం శ్రమించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా బాధ్యులు తూట్నికటి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మధిర ఇంచార్జ్ పార్సపు ఏనుక మాదిగ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎం ఎస్ పి మేష పోగు ఇర్మియ మాదిగ అధికార ప్రతినిధి: బంక జవరత్న మాది గప్రధాన కార్యదర్శిలు ఇరుగు పుల్లారావు మాది గపగిడిపల్లి కాసిం మాదిగ ఉపాధ్యక్షులు పుట్ట భాస్కర్ మాదిగ కనకపుడి వెంకన్న మాదిగ, మంద ఆదాం మాదిగ, కోశాధికారి వేల్పుల మోహన్ రావు మాదిగ, కార్యదర్శులు గొల్లమందల స్వామి దాస్ లతో పాటు పలువురు పాల్గొన్నారు .

# అశ్రునయనాలతో రామిరెడ్డి అంత్యక్రియలు

**తల్లాడ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

గుండెపోటుతో మృతి చెందిన మాజీ డిసిసి కార్యదర్శి గువ్వల రామిరెడ్డి అంత్యక్రియలు శుక్రవారం అశ్రునయనాలతో నిర్వహించారు రాజకీయాల్లో ముక్కుసూటిగా వ్యవహరించే రామిరెడ్డి మరణ వార్తతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభిమానులు డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ మాజీ మంత్రి రామ్ రెడ్డి సోదరులు గోపాల్ రెడ్డి కృష్ణారెడ్డి ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్లు రామిరెడ్డి మృతి దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా రామిరెడ్డి తో స్నేహ బంధాన్ని గుర్తుచేసుకొని విషాదంలో మునిగిపోయారు రామ్ రెడ్డి తండ్రి దివంగత నరసింహారెడ్డి మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కు నమ్మిన బంటుగా ఉండేవారు మొదటి నుండి గువ్వల కుటుంబం కాంగ్రెస్కు విధేయతగా ఉండేవారు ఈ సందర్భంగా కడసారి చూపు కోసం వందల సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు ఈ సందర్భంగా కుటుంబ



సభ్యులను పరామర్శించారు గువ్వల మరణం కాంగ్రెస్కు తీరని లోటు డిసిసి అధ్యక్షుడు నూతి ఆవేదన గువ్వల రామిరెడ్డి మరణం కాంగ్రెస్కు తీరనిలోటని డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు పార్టీ కార్యాలయంలో రాంరెడ్డితో ఉన్న స్నేహ బంధాన్ని గుర్తు చేసుకుంటూ గతంలో రామిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జిల్లా కాంగ్రెస్లో పనిచేసి దివంగత ఎఐసిసి మాజీ కార్యదర్శి మల్లు అనంత రాములతో కూడా సంబంధాలు కలిగిన వ్యక్తి అని ఒక మాటలో చెప్పాలంటే నిబద్ధతగల నాయకుడ్ని కాంగ్రెస్ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు పలువురు



నివాళులు రామిరెడ్డి మరణ వార్త తెలియగానే సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు కాంగ్రెస్ టిఆర్ఎస్ సీపీఎం మండల అధ్యక్షులు గొడుగునూర్ లక్ష్మీరెడ్డి రెడ్డెం వీర మోహన్ రెడ్డి అయిన రామలింగేశ్వరరావు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, బొగ్గుల వెంకట్రామరెడ్డి దుండేటి వీరారెడ్డితల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి నాయకులు కీసర వెంకటరెడ్డి దగ్గుల శ్రీనివాస్ రెడ్డి పైడిపల్లి రవి కాపా అప్పయ్య కాప రామారావు కాప సుధాకర్ గంటల వెంకటాచారి మూకర ప్రసాద్ నివాళులర్పించారు

## మాజీ సి ఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18.**

కేసీఆర్ ఎస్టీలకు రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలోనే పేదలకు,రైతులకు, కార్మికులకు, బహుజనులందరికీ మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ టిఆర్ఎస్ నాయకులపై ఎటువంటి ఆరోపణలు చేసిన రాష్ట్ర ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అమలు చేస్తామన్న గ్యారెంటీలు, హామీలను రేవంత్ రెడ్డి



ప్రభుత్వం అమలు చేసే వరకు ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ నిరంతర పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తాజా మాజీ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## రైతులకు శిక్షణా



**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామం నందు నిర్వహించిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ రైతు శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ..వ్యవసాయ ఆత్మ కమిటీ చైర్మన మధిర శ్రీ. కర్నాటి రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధిర తిళిళీ సైంటిస్ట్ రుక్మిణి దేవి ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులకు వరి , చిల్లీ వెజిటబుల్ క్రాప్స్ లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు మరియు చీడపీడలు నివారణ మీద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ప్రస్తుత ఎల్ నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి వినియోగం తక్కువగా ఉన్నటువంటి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. అదే విధంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఇమ్మడి వాణిశ్రీ మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో ఎరువుల వాడకాన్ని నియంత్రించి, పంటకు అవసరమైన సిఫారసు మేరకు మాత్రమే వినియోగించడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు.అలాగే అపరాల సాగును ప్రోత్సహించాలని ఆమె కోరారు. సమగ్ర పోషక యాజమాన్యం లో రసాయన ఎరువులతో పాటు సేంద్రీయ ఎరువులు మరియు జీవన ఎరువులను సమతుల్యంగా వాడడం ద్వారా నేల సారం మరియు నేల ఆరోగ్యాన్ని మెరుగుపడుతుందని తెలిపారు. నేలలో సూక్ష్మజీవుల కార్యకలాపాలను మరియు పంట ఉత్పత్తి, నాణ్యతను పెంచుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఎంటోమోలాజిస్ట్ నాగస్వతి , ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు , ఆత్మ డైరెక్టర్ కందుల పాపారావు ,సొసైటీ చైర్మన్ బి వెంకటేశ్వర్లు , ఉప సర్పంచ్ సీతయ్యా , తినివీళీ ముష్టికుంట్ల, లక్ష్మీపురం క్లస్టర్స్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాసోత్సవం



**బోనకల్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పోషకాహార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఓషన్ మా కార్యక్రమంలో భాగంగా చొప్పకట్లపాలెం, బోనకల్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి 1000 రోజుల యొక్క ప్రాధాన్యతను వివరించారు గర్భిణీగా నమోదైన దగ్గర నుంచి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండు వరకు ఉన్న కాలాన్ని వెయ్యి రోజులుగా పరిగణించడం జరుగుతుందన్నారు ఈ రోజులలో తీసుకోవాల్సిన పోషకాహార ప్రాధాన్యతను వివరించడం జరిగింది మొదటి రెండు సంవత్సరాలలో బిడ్డ యొక్క మెదడు అభివృద్ధి 90 శాతం పూర్తవుతుందని ఈ రెండు సంవత్సరాల కాలంలోనే బిడ్డకు అందించాల్సిన పోషకాహార ప్రాధాన్యత ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. అనంతరం పోషకాహార ప్రతిజ్ఞను తల్లులతో చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయమ్మ, రమాదేవి, మర్సకట్ల మరియమ్మ, మిరియాల రమాదేవి, రత్నకుమారి, యార్లగడ్డ శిరీష,ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# స్వచ్ఛతే సేవ.. పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:**

గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛత హి సేవ-202627 కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపిఓ అనూష హాజరై విద్యార్థులకు స్వచ్ఛత,పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఇంటి నుంచి మొదలుకొని పాఠశాల, గ్రామం వరకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డిపిఓ అనూష మాట్లాడుతూ నాలుగు రకాల చెత్తను వేరు చేసే విధానం, తడి-పొడి చెత్తను ప్రత్యేకంగా సేకరించడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణం,నీటి పొదుపు, మొక్కల పెంపకం,ప్రకృతి పరిరక్షణ,గ్రామ పరిశుభ్రత వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు స్వచ్ఛతపై అవగాహన పెంచుకుని తమ కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలకు కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ,స్వచ్ఛత, పచ్చదనం,చెత్త సేకరణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 25 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు డిపిఓ అనూష చేతుల మీదుగా మొదటి మూడు బహుమతులను అందజేశారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకుంటే భవిష్యత్‌లో ఆరోగ్యకరమైన,పచ్చదనంతో కూడిన గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు,సర్పంచ్ బానోత్ సదర్ లాల్,ఉపసర్పంచ్ తుళ్ళూరి ప్రకాశరావు,పాఠశాల హెచ్ఎం యోగితా వేణి,ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి యాకుబ్, పంచాయతీ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








## ఏజెన్సీ గిరిజనులకు పోలీస్ ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:**



ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానిక ఆదివాసీ, గిరిజన నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో పాటు ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, వెడ్మ బొజ్జు, రాందాస్ నాయక్‌లు శుక్రవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. 2026 పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంత పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోవడం వల్ల స్థానిక గిరిజన యువతకు తీరని నష్టం జరుగుతోందని వారు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో అమలులో ఉన్న జీవో ఎంఎస్ నెంబర్ 109 (తేదీ 17.06.1988), గెజిట్ నోటిఫికేషన్ నెంబర్ .49 (తేదీ 10.05.2018) నిబంధనలను పరిశీలించి, ప్రస్తుతం కొనసాగుతున్న నియామక ప్రక్రియలోనే ఈ రిజర్వేషన్లు వర్తింపజేయాలని కోరారు. పినపాకతో పాటు రాష్ట్రంలోని అన్ని ఏజెన్సీ ప్రాంతాల నిరుద్యోగులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు.

## మణుగూరు పాలిటెక్నిక్ కళాశాలలో వంటావార్పు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీ ఎంఆర్పీ మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగులు శుక్రవారం వంటావార్పుతో వినూత్న నిరసన తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ విలీనంతో కళాశాలల ఉనికితో పాటు విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆందోళన శుక్రవారంతో 31వ రోజుకు చేరిందని తెలిపారు . ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర టీపీజేఏసీ కోచైర్మన్ జి. ఉదయ్ భాస్కర్, మణుగూరు టీపీజేఏసీ చైర్మన్ తెల్లం శ్రీనివాస్, నాయకులు వినీల్, మేరీ మాత, లక్ష్మణ్, కృష్ణ, రాంబాబు, బి. రాంబాబు, ప్రతాప్, శాంతి సుధ, . బాలకృష్ణ, రంజిత్, వెంకటరమణ, రామ్ గణేష్, కార్తీక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టాలి



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:**

మణుగూరు మండలంలో సాధారణం కంటే 50 శాతం తక్కువ వర్షపాతం నమోదై కరువు పరిస్థితులు నెలకొన్నందున, రైతులు, కూలీలను తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాల యంలో అధికారులకు వినతిపత్రం అందజేసి, పోస్టర్‌ను ఆవిష్కరించారు. వర్షాభావంతో తీవ్ర పంట నష్టం జరగబోతోందని, రైతులు, కూలీలు వలస బాట పట్టే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్ట పరిహారం చెల్లించడం, ఉపాధి హామీ కూలీ రూ.600 పెంచి 200 రోజుల పని కల్పించడం, రేషన్ ద్వారా సబ్సిడీ నిత్యవసరాలు అందించడం, బ్యాంకు రుణాలు రద్దు చేయడంతో పాటు సీతారామ ప్రాజెక్టు నీళ్లతో రేగులగండి, పగిడేరు, సాంబయ్యగూడెం చెరువులను నింపి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎం ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆదిలక్ష్మి, పిఓడబ్ల్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు కోడిమీ రాధ, రాపర్తి లక్ష్మి, సాధనపల్లి రవి పాల్గొన్నారు.

## మణుగూరులో డీపీవో పర్యటన



**మణుగూరు, ప్రభాతవార్త సెప్టెంబర్ 18:**

మణుగూరు మండలంలోని తోగూడెం, కూనవరం, రామానుజవరం గ్రామ పంచాయతీల్లో జిల్లా పంచాయతీ అధికారి బి. అనూష శుక్రవారం పర్యటించారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు, ప్రజలకు ఇంకుడు గుంతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అలాగే రామానుజవరంలోని కొండాయిగూడెం పుష్కర ఘాట్ వినాయక నిమజ్జన స్థలాన్ని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం . శ్రీకాంత్, ఎంపీవో పి . వెంకటేశ్వరరావు, సర్పంచులు మడకం కృష్ణ, ఎనిక శ్వేత, బాడీష కల్పన, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## యూపీఐ లావాదేవీలపై పన్ను ఉపసంహరించుకోవాలి



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:ే**

ఽంద్ర ప్రభుత్వం యూపీఐ లావాదేవీలపై విధించిన పన్ను నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకుడు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం మణుగూరు లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులు ఉచితంగా ఉంటాయని భావిస్తున్న వేళ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే కేంద్రం ఈ భారాన్ని మోపిందని విమర్శించారు. ఈ పన్ను వల్ల దేశ ప్రజలపై రూ.30 వేల కోట్లకు పైగా అదనపు భారం పడుతుందని, వ్యాపారులు ఈ మొత్తాన్ని వినియోగదారుల నుంచే వసూలు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతున్న వేళ, పన్నుల పేరుతో మరింత భారం వేయడం సరికాదని, వెంటనే ఆన్‌లైన్ లావాదేవీలపై పన్నులను ఎత్తివేసి సామాన్యులకు ఊరట నివ్వాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సంజీవరెడ్డి, యాకయ్య, సతీష్ బాబు, జంపయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో అన్నదానం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్18:**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మణుగూరు నూతన పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ రవీంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు సిఐ పాటి నాగబాబు, ఎస్సైలు నగేష్ కుమార్, రావుఫ్ స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు. నవరాత్రుల సందర్భంగా స్టేషన్‌లో చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మీడియా రిపోర్టర్లు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**మణుగూరు,ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్టీలకు రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మణుగూరు పట్టణం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ 10 ఏళ్ల పాలనలోనే పేదలు, రైతులు, కార్మికులకు అసలైన మేలు జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా, ఇచ్చిన 6 గ్యారెంటీలు, హామీలను అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, పోశం నరసింహారావు, ముత్యంబాబు, వట్టం రాంబాబు, ఆవుల నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, మడి స్వరూప, పెనుగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీజే నిర్వాహకులతో సమావేశం



**టేకులపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం వ్యాప్తంగా ఉన్న సౌండ్ డెకరేషన్ నిర్వహకులు తో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ ఎస్సై కే తిరుపతి సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వినాయకుడి మండపాల దగ్గర డీ జే లు పర్మిషన్ లేదని కావున ఎవరు అత్యుత్సాహం ప్రదర్శించి డీజేలు నిర్వహించి సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేయొద్దని నిర్వాహకులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సోమ్లి చిత్రపటానికి నివాళులు



**కామేపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెం దిన ఉపాధ్యాయుడు మూడ్ శ్రీనివాస్ కుటుం బాన్ని టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ పరామర్శించారు.శ్రీనివాస్ మాతృమూర్తి సోమ్లి మృతి చెందటంతో వారి కు టుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించా రు.ఆమె మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన సోమ్లి దశదిన కార్యక్ర మం లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివ నాయక్, బర్లగూడెం సర్పంచ్ మాలోత్ కిషన్, టీఎస్ టిటిఎఫ్ గార్ల మండల అధ్యక్షులు వీరు,జిల్లా నాయకులు భోజ్య నాయక్, నరేష్,శ్రీనివాస్, కోటయ్య, మం జీ ,మోహన్, ఏటీఎఫ్ రాష్ట్ర నాయకులు మోకా ళ్ళ రామచంద్రు, సీఆర్పీలు ఉపేందర్, వీరన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## చేయూత దరఖాస్తుదారుల క్షేత్రస్థాయిలో పరిశీలన

**కారేపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



చేయూత సామాజిక భద్రత పెన్షన్ల పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలన మం డ లం లో ముమ్మ రంగా కొనసాగుతుంది. మంగళ్ తండా కొత్త తండా ఉసిరికాయ పల్లి గ్రామంలో శుక్రవారం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ ఎంపీడీవో పద్మ వివరాలను పరిశీలిం చారు. సుమారు ఆన్లైన్లో 857 మంది లబ్ధిదారులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. 11 గ్రామపంచాయతీలను ఎంపీడీవో ఇరిగేషన్ ఏఈ 10 మరో ఏఈ రాజీవ్ గాంధీ 9 ఎంఈఓ 11 గ్రామపంచాయతీలో పరిశీలన నిర్వహిస్తున్నారు . ఈనెల 16 నుంచి 25 వ తేదీ వరకు పెన్షన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నారు.. చేయూత పెన్షన్ల కోసం వచ్చిన ప్రతి దర ఖాస్తును ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల ప్రకారం క్షుణ్ణంగా వివరాలు సేకరిస్తున్నారు.దరఖా స్తుదారుల నివాస స్థితి, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, పెన్షన్ కేటగిరీ, అర్హత ప్రమాణాలు తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిర్ధారించాల్సి ఉంటుంది.చేయూత పెన్షన్ల కోసం వచ్చి న ప్రతి దర ఖాస్తును ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల ప్రకారం క్షు ణ్ణంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తుదారుల నివాస స్థితి, సామా జిక, ఆర్థిక పరిస్థితులు, పెన్షన్ కేటగిరీ, అర్హత ప్రమాణాలు అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారు. అర్హత ఉన్న దరఖాస్తులను స్పష్టంగా గుర్తించ డంతో పాటు, అనర్హత ఉన్న దరఖాస్తులకు నిర్దిష్ట కారణాన్ని చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్లో తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎం హరి ,భూక్య నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి.



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం మండల కమిటీ సమావేశం. ఈ సమావేశంలో పి వై ఎల్ మండల కార్యదర్శి మాట్లాడుతూ... విప్లవాల ఖిల్లాగా పేరుగాంచిన ఖమ్మంలో జరిగే అ ఖిలభారత రైతు కూలీ సంఘం 4వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ జాతీయ మహాసభలకు ప్రగతిశీల యువజన సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఈ మహాసభలకు యువతను కదిలించుటకు మా సంఘం వంతు కృషి చేస్తామన్నారు. ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించి పోరాటాలకు రైతాంగం యువత మేధావులు కదలి వచ్చేలా పిలుపునిస్తామన్నారు. ఈ జాతీయ మహాసభలు ఖమ్మం జిల్లాలో జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతాంగ పోరాటాలపై పోడు భూములు నరికించి, గిరిజన గిరిజన ఇతరులకు పట్టాలి ఇప్పించిన ఘనత ఈ సంఘాన్ని దే అని వారన్నారు. రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఈ అఖిల భారత రైతు కూలీ సంఘం మహాసభలకు మేధావులు, యువత విద్యార్థులు అధిక సంఖ్యలో కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడెం రవి, భూక్య లక్ష్మణ్, జార్జ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సభ్యత్వ నమోదు



**టేకులపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్ల సభ్యత్వం కార్యక్రమం మండల అధ్యక్షులు అధ్యక్షులు ఆంగోత్ సంతులాల్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆదారేషన్ కలిగి ఉన్న ప్రతి రేషన్ డీలర్ల సభ్యత తీసుకోవాలని ఈ సభ్యత్వం వల్ల డీలర్ ఉపయోగాలను చేకూరుతాయని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు. అజ్మీర రామ గుగలోత్ రామ్ చందర్ గోగ్గల కళ్యాణ్ సోలం రాంబాబు పాల్గొన్నారు

## ఏన్కూరు గురుకులంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**ఏన్కూరు, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వ హించారు.ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నంద్యాల బాలకృష్ణ ఆధ్వర్యంలోని వైద్య బృందం గురుకుల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది.ఈ సందర్భంగా..విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించారు.జ్వరం..జలుబు..దగ్గు..ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలతో పాటు విద్యార్థులకు ఎదుర వుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి చికిత్స అందించి..ఆరోగ్య పరిరక్షణకు తీసు కోవాల్సి న జాగ్రత్తలపై సూచనలు చేశారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని..శుభ్రమైన ఆహారం..తాగు నీరు తీసుకోవాలని వైద్యులు సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు అనారోగ్య లక్ష ణాలు కనిపించిన వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేసి వైద్యులను సంప్రదించాలని తెలిపారు.విద్యా ర్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చాలా అవసరమని..పాఠశాలలో తరచుగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామ ని ఆయన తెలిపారు.పరిశుభ్రత పాటించడం..సమయానికి ఆహారం తీసుకోవడం..వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదిం చడం వంటి అంశాలపై విద్యార్థులకు ఆయన సూచనలు చేశారు.మారుతున్న వాతా వరణ పరిస్థితులలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.




## 13వ వార్డులో అన్నదానం





**ఇల్లందు ,సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

పట్టణంలోని 13వ వార్డులో కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద శుక్రవారం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం మండపం వద్ద భక్త జనానికి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా మాజీ గ్రంథాలయ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, 18 వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి కిరణ్ వినాయకుడికి ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. వీరిని సారయ్య శాలువాతో సత్కరించారు. ప్రతి ఏటా వినాయక చవితి నవరాత్రుల వేడుకలలో ఎంతో భక్తి శ్రద్ధలతో వార్డులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలు సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ఆ భగవంతున్ని నిత్యం ప్రార్థిస్తున్నట్లు దండు సారయ్య పేర్కొన్నారు. వార్డు లోని ప్రజలకు నిత్యం అండ దండగ నిలుస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## కరువు మండలంగా ప్రకటించాలి




**టేకులపల్లి, ప్రభాతవార్త:**

ఎలినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విధానాల వలన కరువు తీవ్రత పెరిగిందని జూన్ నుండి నేటి వరకు పడాల్సిన సాధారణ వర్షపాతం కంటే 22.5 తక్కువగా పడిందని సాధారణ వర్షపాతం కంటే ఆగస్టు నెలలో 37 సెప్టెంబర్ నెలలో 77 తక్కువగా పడిందని జూన్ నుండి నేటి వరకు రాష్ట్రంలో 626 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా 485 మిల్లీమీటర్లు మాత్రమే కురిసిందని అఖిల భారత రైతు కూలీ సంఘం టేకులపల్లి మండల అధ్యక్షులు గుగలోత్ రామచంద్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో భూక్య నర్సింగ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 40 శాతం వరకు లోటు వర్షపాతం నమోదయిందని రాష్ట్రంలో మొత్తం 621 మండలాల గాను 376 మండలాలు కరువు బారిన పడ్డాయని అన్నారు భూగర్భ జలాలు తగ్గిపోయి బావులలో బోర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని అన్నారు. గత సంవత్సరం కంటే వరి సాగు 12 లక్షల ఎకరాలు తగ్గిందని పత్తి ఇతర మెట్ట పంటలు పూత ఖాతా దశకు వస్తున్న ఈ సెప్టెంబర్ నెలలో మరీ తక్కువ వర్షపాతం పడటం వలన భూమిలో తేమ తగ్గి పైర్ల ఎదుగుదల కూడా ఆగిపోతుందనీ పరిస్థితి ఇలాగే కొనసాగితే వరితో సహా వేసిన పంటలన్నీ ఎండి పోతాయని అన్నారు కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టేకులపల్లి మండలాన్ని మరియు తెలంగాణ రాష్ట్రాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి ఎట్టి నరసింహారావు ఏఐకేఎంఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ భూక్య కీర్య మేకల పొట్టయ్య ఈసం సమ్మయ్య సూరన్న భాను వెంకట్రాం బానోతు వెంకట్రాం నెల్లూరి నాగేశ్వరరావు ఆంబోతు బాలు అనంతోజు చంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలను సందర్శించిన డిగ్రీ విద్యార్థులు

**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల నుంచి సైన్స్ విభాగంలో మొదటి, మూడవ సంవత్సరం చదువుతున్న 50 మంది విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా స్థానిక వ్యవసాయ కళాశాలను శుక్రవారం సందర్శించారు. ఈ క్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.హేమంత్ కుమార్ విద్యార్థులకు వ్యవసాయ కళాశాలలో పండిస్తున్న వివిధ వ్యవసాయ పంటలు, ఉద్యాన పంటల సాగు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం , ప్రదర్శన క్షేత్రాలు మరియు వినూత్న వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించటం జరిగినది. తరువాత విద్యార్థులు వివిధ పంటల సాగు విధానాలను ప్రదర్శన క్షేత్రాలను సందర్శించి శాస్త్రీయ సాగు విధానాలను తెలుసుకున్నారు. అదేవిధంగా బి. శివ, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉద్యాన విభాగం విద్యార్థులకు పందిరిలో కూరగాయల సాగు విధానాలు, వివిధ కూరగాయల పంటల్లో మల్చింగ్, సూక్ష్మ నీటిపారుదల, ఫెర్టిగేషన్, వివిధ పూల పంటల సాగు విధానాలు, కొబ్బరి మరియు ఆయిల్ పామ్ లో వివిధ అంతర పంటల సాగు ప్రకృతి విధానంలో కూరగాయల సాగు విధానాలు తెలియపరిచారు. డా. రాంప్రసాద్ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి అవకాశంగా పుట్టగొడుగులు పెంపకం యూనిట్, వానపాముల తయారీ యూనిట్, మట్టి పరీక్షా విధానం గురించి తెలిపారు.



# అశ్వారావుపేట వార్త

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**దమ్మపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు, నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం బిఆరఎస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో వారికి జరిగిన మేలును గుర్తు చేసుకుంటూ ఆయన మళ్ళీ ముఖ్యమంత్రిని చెయ్యడానికి గిరిజనులు అందరూ సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. గిరిజన నాయకులు రావుల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రూప్ సింగ్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, ఉప సర్పంచ్ ముత్తిన రామకృష్ణ, గిరిజన యూత్ నాయకులు జారే రామకృష్ణ, పాయం ప్రవీణ్, మండల సీనియర్ నాయకులు దారా యుగంధర్, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసుబాబు, నియోజకవర్గ యూత్ మాజీ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల మాజీ యూత్ అధ్యక్షులు మండవ సత్యనారాయణ, అబ్దుల్ జిన్న, వెలుగోటి మహేష్, రావూరి వీరయ్య, దారా రాము, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, తాళ్ల వెంకటేశ్వరావు, మద్దెల పుల్లారావు, కొలికపోగు కాంతారావు, బండి ప్రసాద్, దండబత్తుల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆరాధ్యుడు కెసిఆర్

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్యుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని, గిరిజన జనాభా ఆధారంగా విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు మెరుగుపర్చాలనే సదుద్దేశంతో కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో గిరిజన బిడ్డలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం గిరిజన రిజర్వేషన్లు 6 శాతం నుండి 10శాతం పెంచి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ తండాలకు గూడేలకు గ్రామ పంచాయతీ హోదా కల్పించాలంటూ గిరిజనులు చేసిన దశాబ్దాల పోరాటాలను గుర్తించి, స్వరాష్ట్రంలో తండాలను, గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కు తుందన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో బీఆరఎస్ హయాంలో 26 వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇవ్వటమే కాకుండా, ఆ భూములకు సైతం రైతుబంధు అందించి గిరిజన రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని, గిరిజనులకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని మెచ్చా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జూపల్లి రమణారావు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్ రెడ్డి, యుఎస్.ప్రకాశ్ రావు, సంక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పర్యటించిన డిప్యూటి కలెక్టర్

**దమ్మపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**



డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట మండల తహశీల్దార్ శుక్రవారం మండలంలోని పూసుకుంట, కట్కూరు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ స్కూల్స్, పాఠశాలలను సందర్శించి పిల్లల యొక్క ప్రతిభ పాటవాలను స్వయంగా అడిగి పరిశీలించారు. గ్రామస్తుల నుండి సమస్యలను తెలుసుకొని త్వరితగతిన సమస్యలను పరిష్కరించుటకు హామీ ఇచ్చియున్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ ఉత్కంఠ భరిత పోటీలు

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14, అండర్ 17, బాల, బాలికల క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణం లో కొనసాగుతున్నాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, తదితర విభాగాల్లో ప్రతిభను చాటుతున్నారు. అండర్ 17 ,బాలికల ఖోఖో, విభాగంలో జడ్పీహెచ్ఎస్ నాచారం, ఈఎంఆర్ఎస్ గండుగులపల్లి, జట్లు ఫైనల్స్ కు చేరుకున్నాయి. అండర్ 14 ,ఖోఖో, విభాగంలో జడ్పీహెచ్ఎస్ గండుగులపల్లి, ఏజీహెచ్ఎస్ గొల్లగూడెం జట్లు పోటీపడ్డాయి. అలాగే అండర్ 17 బాలికల వాలీబాల్ లో ఏ జి హెచ్ ఎస్, అంకంపాలెం, ఏ జి హెచ్ ఎస్ గొల్లగూడెం జట్లు ఫైనల్స్ కి చేరుకున్నాయి. అథ్లెటిక్స్ 100, 200, 800, 1500 మీటర్ల పరుగులు, 400 మీటర్ల పరుగు వంటి విభాగాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో ఈ ఎం ఆర్ ఎస్ గండులపల్లికి చెందిన పి. జాహ్నవి, వై సౌజన్య,ఈజి హెచ్ ఎస్ గుండుగులపల్లి తదితర విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించడానికి పిఈటి లు, పీడీలు సహకరిస్తున్నారు.



## ఆయిల్ ఫామ్ గెలలకు కనీస మద్దతు ధర రూ: 25 వేలు ఇవ్వాలి

### కేంద్ర రైతు సంక్షేమ శాఖ మంత్రికి ఆలపాటి వినతి

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**



ఆయిల్ ఫామ్ రైతులకు గెలల కనీస హామీ ధరను మెట్రిక్ టన్నుకు రూ :25 వేలుగా నిర్ణయించాలని తెలంగాణ ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘ అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, రైతు సంఘ రాష్ట్ర నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు సమక్షంలో వినతి పత్రం సమర్పించారు. దక్షిణాది రాష్ట్రాల రైతాంగ సమస్యలు, ఆయిల్ పామ్ రైతు సమస్యలపై మంత్రి తుమ్మల తో హైదరాబాదులో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో కీలక సమావేశానికి విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్ ను ముందుగానే ఆలపాటి కలిశారు. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ మిషన్ ఆన్ ఎడిబుల్ఆయిల్ పామ్ (ఎన్ ఎం ఈ ఓపి) ను అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణలో కూడా ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తున్నప్పటికీ ఎరువులు, కూలీలు, రవాణా ఖర్చులు పెరగడంతో రైతులపై సాగు భారం పెరిగిందని కేంద్రమంత్రికి ఆలపాటి వినతి పత్రం ద్వారా తెలిపారు. ప్రస్తుతం గెలల ధరల్లో హెచ్చుతగ్గులు ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, క్రూడ్ పామ్ ఆయిల్ ధరలు మెట్రిక్ టన్నుకు రూ :1:40 లక్షల స్థాయిలో కొనసాగిస్తూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. అందువల్ల తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతులకు మెట్రిక్ టన్ను రూ:25 వేలు కల్పించాలని, కేంద్ర మంత్రిని కోరినట్లు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ చర్యతో తెలంగాణలో ఆయిల్ ఫామ్ సాగు మరింత ప్రోత్సహించబడుతుందని సంఘ అధ్యక్షుడు ఆలపాటి అన్నారు.

## సీతారాంపురంలో ఎంపిడిఓ పర్యటన

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రాముల వారి దేవాలయంలో స్వామివారి దర్శనం చేసుకుని, వివో ఫిల్లింగ్, వితంతు పెన్షన్ లు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి రంగమ్మ, ఉప సర్పంచ్ జల్లిపల్లి ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి వేణు, నాచారం కార్యదర్శి సంతోష్, సీతారాంపురం గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జల్లిపల్లి కిషోర్, యామర్తి సత్యనారాయణ, అదపా సాంబశివరావు, తాటి బాలరాజు, జల్లిపల్లి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# అవని వెంచర్ గణనాధునికి 42 లక్షల రూపాయల కరెన్సీ అలంకరణ

సత్తుపల్లి సెప్టెంబర్ 18 ప్రభాత వార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అవని వెంచర్ లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. శుక్రవారం వరలక్ష్మీ ్మ పూజ సందర్భంగా అవనీ వెంచర్ లోని మహిళలు పురుషులు గత రెండు రోజుల నుంచి శ్రమపడి జమ చేసిన దాదాపు 42 లక్షల రూపాయల కొత్త కరెన్సీ నోట్లతో గణనాధునికి అలంకరణ చేశారు.



సత్తుపల్లి మున్సిపాలిటీ మొత్తం మీద ఏ మండపాల్లో ఏర్పాటు చేయని ఇంత పెద్ద ఎత్తున కరెన్సీ నోట్లు శుక్రవారం నాడు అవని వెంచర్లు రూ 42 లక్షల రూపాయల కరెన్సీని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేయడం పట్టణంలో విశేషంగా నెలకొంది. కరెన్సీ నోట్లతో అలంకరించిన ఈ గణనాధుని పట్టణంలోని పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ అవని వెంచర్ లోని కుటుంబాల వారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు 2021 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగాజరుపుకుంటున్నారు.




## గణేష్ మండపాలు సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే

సత్తుపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



సత్తుపల్లి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన పలు మండపాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని జేవియర్ పార్క్ ఎదురుగా ఏర్పాటు చేసిన శ్రీ ప్రసన్న గణపతి స్వామివారి నవరాత్రి మహోత్సవాల్లో, అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు లలితకుమారి రోడ్, 3వ వార్డు అవని వెంచర్, 5వ వార్డు కేసీఆర్ డబుల్ బెడ్రూమ్, 20వ వార్డు బైపాస్ రోడ్, 22వ వార్డు నేతాజీ రోడ్‌లలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సండ్ర వెంకట వీరయ్య సందర్శించారు. ఆయా మండపాల్లో వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులతోఆత్మీయంగామమేకమయ్యారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్యకు ఉత్సవ కమిటీ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. గణనాథుని ఆశీస్సులు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతికుటుంబంలోసుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సిరిసంపదలువెల్లివిరియాలని సండ్ర వెంకట వీరయ్య ఆకాంక్షి ంచారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బి ఆర్ ఎస్ నాయకులు మల్లూరి అంకంరాజు, పర్వతనేని వేణు, వల్లభనేని పవన్, అద్దంకి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు

పెనుబల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని లంకపల్లి సెక్టార్ వి ఎం బంజర్ పంచాయతీ ఎంప్లాయిస్ కాలనీ అంగన్వాడి కేంద్రం నందు శుక్రవారం పోషణ మాస ఉత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి భూక్య ప్రసాద్, ఉపసర్పంచ్ తాళ్లూరి రవికుమార్, వార్డు మెంబర్ భూక్య రాము, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. పిల్లలు గర్భిణీకాలం నుంచి రెండు సంవత్సరాల వరకు ఉన్న వెయ్యి రోజులు గోల్డెన్ డేస్ గా పరిగణించాలని, ఈ సమయంలో తల్లులు, పిల్లలను సరైన పోషకాహారం అందించడంలో కుటుంబ సభ్యులు, తండ్రుల బాధ్యత ఎంతో ఉందని ఎసిడిపివో మెహరున్నీసా అన్నారు. పోషణ మాసంలో టీం ప్రకారంగా తల్లులు, పిల్లల పోషకాహార విషయంలో మగవారి పాత్ర చాలా కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య ప్రసాద్ గర్భిణీలకు చీర, జాకెట్, పూలు,పండ్లు, పిల్లలకు పలకలు అందజేశారు. గ్రామ పెద్దలు కాంతయ్య, తేజవత్ రాజనాయక్ , సాంబిరెడ్డి, కృష్ణ, సాయి, సూపర్వైజర్ అనురాధ, అంగన్వాడీ టీచర్స్ శిరోమణి, వరలక్షి ్మ, రాధిక, అంజమ్మ, గ్రామ పెద్దలు తల్లులు పాల్గొన్నారు.

## గణేశుని నిమజ్జనం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం

కల్లూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



శ్రీమణికంఠ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేశుని నిమజ్జన సందర్భంగా శుక్రవారం పడమటి లోకవరం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ మణికంఠ గణేష్ ఉత్సవ కమిటీ ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి తొమ్మిదవ వార్డు పుర మహిళా కౌన్సిలర్ కళ్యాణపు నవ్య కొండలరావు, దంపతులు (మాజీ గ్రామ సర్పంచ్) ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ గణేశుని నిమజ్జన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఎస్టీ తండా నాయకులు పాడ్యా వీరాలాల్ నాయక్, యస్ బ్రదర్స్, నంబూరు రాంబాబు, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు పాడ్య వినాయక ,గుగులోతు మణికంఠ, నంబూరి భాను తేజ, శివమణి, మూడు కార్తీక్, హరిప్రసాద్, ఇస్లావత్ సంతోష్, అవినాష్, అన్వేష్, బానోతు తేజ, ఇస్లావత యశ్వంత్, భూక్య కార్తీక్, పాడ్యావరణ్ కుమార్, పాడియా మణికంఠ, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి పివీఎన్ఆర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

సత్తుపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ ఏరియా పరిధిలోని పివిఎన్ సెంటినరీ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఐదవ రోజున శుక్రవారం సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.సింగరేణి ఉద్యోగులు నివసించే పీవీఎన్ఆర్ సెంటనరీ కాలనీలో ఐదవ సంవత్సరం గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగాప్రతిరోజు వినోద కార్యక్రమాలు నిర్వహించడంజరుగుతుంది .కాలనీ సోదరీమణులచే ఉదయం సామూహిక కుంకుమ పూజలు, అదేవిధంగా సాయంత్రం సోదరీమణులచే జ్యోతులచే స్వామివారికి మహా హారతి ఇవ్వడం జరిగింది. సింగరేణి శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు.



## ఏజెన్సీ యువతకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు 2026 పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంతాల పోస్టులకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష ్మణ్‌కుమార్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి ముఖ్యమంత్రికి లేఖ అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, ఉపాధి అవకాశాలు పరిమితంగా ఉన్న నేపథ్యంలో అక్కడి ఆదివాసీ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించడం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో స్థానిక యువతకు ప్రాతినిధ్యం పెంచడం ద్వారా వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందుతుందని తెలిపారు. గతంలో అమలైన రిజర్వేషన్ విధానాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత నియామక ప్రక్రియలోనూ ఏజెన్సీ ప్రాంతాల యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని కోరారు.

## ఎయిడ్స్ కంట్రోల్‌పై కళాజాత

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారంతో అశ్వరావుపేట పట్టణంలో, మండలంలోని వినాయకపురం సెంటర్‌లో ఎయిడ్స్ నిర్మూలనపై కళాజాత నిర్వహించారు. పోలూరి రాము జానపద కళాబృందం వారు హెచఐవి ఎలా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అదే విధంగా సుఖ వ్యాధుల యొక్క లక్షణాలు యొక్క ప్రాముఖ్యత 1097 టోల్ ఫ్రీ నెంబర్ క్యూఆర్ స్కానర్ సెల్ఫ్ రిస్క్ అసెస్మెంట్ పైన కళాకారులు ఆటపాట ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, ఐ సి టి సి కౌన్సిలర్ జోసెఫ్, వై ఆర్ జె కె ఆర్ సంస్థ సూపర్వైజర్ లక్షీ ్మ, లింక్ వర్కర్ స్వప్న, కళాకారులు రాంబాబు, గురవయ్య, పృథ్వి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏసిబికి చిక్కిన హాస్టల్ సబార్డినేట్

**వంట మనిషి జీతం బిల్లు చెయ్యాడానికి 20 వేలు లంచం డిమాండ్**

**ఏసిబిని ఆశ్రయించిన భాదితురాలు**

**14 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ పట్టుకున్న ఏసిబి బృందం**

**వివరాలు వెల్లడించిన డిఎస్పీ వై.రమేష్**



**చర్ల, సెప్టెంబరు 18,(ప్రభాతవార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సత్యనారాయణ పురం గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహంలో వంట మనిషి ( కుక్ ) పనిచేస్తున్న వర్కర్ కు జీతాల బిల్లు చెయ్యడానికి ఇంచార్జి వార్డెన్ బూక్యా లాల్ సింహ ఇరవై వేలు లంచం ఆశించి బంగపడ్డాడు.వార్డెన్ వేదింపులు తట్టుకోలేక భాదితురాలు ఏసిబి అధికారులను ఆశ్రయించింది.భాదితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసిబి అధికారులు వంట మనిషి ( కుక్ ) నుండి వార్డెన్ 14 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి ఏసిబి డిఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం పాల్వంచలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న బూక్యా లాల్ సింగ్ చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుభందంగా నడుస్తున్న ఎస్ ఎం ఎస్ హాస్టల్ తోపాటు సత్యనారాయణ పురంలోని గిరిజన బాలుర వసతి గృహం ఇంచార్జి వార్డెన్ పనిచేస్తున్నారు.ఇదే హాస్టల్ వంట మనిషి ( కుక్ ) పనిచేస్తున్న వ్యక్తి ఆరు రోజులు సెలవు పెట్టి వెళ్లారు.అనంతరం విధులకు హాజరై పనిచేసిన క్రమంలో జీతాల బిల్లులు చెయ్యడానికి హాస్టల్ వార్డెన్ ఆమె నుండి ఇరవై వేలు లంచం ఆశించాడు.అంత డబ్బు ఇవ్వలేనని ఎంత చెప్పిన వినకపోవడంతో 14వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకొని విషయాన్ని ఏసిబి అధికారులకు తెలిపి వారిని ఆశ్రయించడంతో రంగంలోకి దిగిన ఏసిబి బృందం వంట మనిషి నుండి వార్డెన్ 14 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ పట్టుకొని నగదును స్వాధీనం చేసుకొని వార్డెన్ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వరంగల్ కోర్టులో హాజరు పరచనున్నట్లు డిఎస్పీ వై.రమేష్ తెలిపారు.ఏసిబి బృందంలో ఏసిబి సి.ఐ ఎన్.కేశవ్ ఇతర సిబ్బంది ఉన్నారు.



## రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

**ములకలపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

మండలంలోని పొగళ్లపల్లి రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వ ర్యంలో శుక్రవారం రైతులకు ఆధునిక వ్యవసా య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. పంటల సాగు, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటలు తదితర అంశాలపై రైతులకు అవ గాహన కల్పించారు.ఈ సందర్భంగా వరిలో సన్న రకాల సాగు, హెచ్‌టీ ప్రత్తి సాగు వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు, నానో ఎరువుల వినియోగం–ప్రయోజనాలు, ఆయిల్‌పామ్, నూనె గింజల సాగు, సమగ్ర వ్యవసాయం, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు వంటి అంశాలపై నిపుణులు వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడు తూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అను గుణంగా రైతులు శాస్త్రీయ, ఆధునిక పద్ధతులను పాటించాలని సూచించారు. పంటల ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యంలో వ్యవసాయ శాఖ సూచనలు పాటించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం కోఆర్డినేటర్ భరత్ మాట్లాడుతూ పంటల వైవిధ్యాన్ని పెంచుతూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్‌పామ్, నూనె గింజల సాగుతో పాటు సమగ్ర వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రవికుమార్, మండల వ్యవసాయ అధికారి అరుణ్‌బాబ వ్యవసాయ విస్తరణ అధికారులు సుజాత, రమేష్, సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సులో

# వినతుల వెల్లువ

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 18)**



దుమ్ముగూడెం మండల పరిధిలోని ములక పాడు గ్రామం వద్ద ఉన్న దుమ్ముగూడెం విద్యు త్ సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం వినియోగదారుల సదస్సు(కోర్టు) ను నిర్వహించారు టీజీఎన్ పిడిసిఎల్‌చైర్మన్ మాధవరావు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండలంలోని అనేక గ్రామాల నుండి ప్రజలు వినియోగదారులు తమ సమస్యలను వినతి పత్రాలతో సమర్పించారు దుమ్ముగూడెం మండల సర్పంచుల తరుపున ప్రగళ్లపల్లి సర్పంచ్ తుర్రం నవీన్ మండలంలో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిష్కరించా లని ఆయనకు విజ్ఞప్తి చేశారు మండలం లో ఉన్నటువంటి సబ్ స్టేషన్ పరిధిలో సిబంది తక్కువగా వునందువల్ల సమస్యలు పరిస్కారం త్వరగా కావడం లేదనీ అదనపు సిబ్బంది ని నియమించాలని సింగిల్ కేబుల్ ఉండడం వల్ల స్ట్రీట్ లైట్స్ నిరంతరం వెలుగుతున్నాయి కేబుల్స్ మార్చాలి ఓవర్ లోడ్ కారణంగా లో వాల్టేజ్ వున్న ప్రాంతం లో కొత్త ట్రాన్స్ ఫర్ ఏర్పాటు చేయాలి మండలం లో చాలా చోట్లు డామేజ్ పోల్స్ రీప్లేస్ చేయాలి ప్రధానమంత్రి జూగా లైన్స్ మండలం లో పూర్తి చేయకుండా కొత్త లైన్స్ వేసే కాంట్రెక్టర్ చర్లలో పనులు ప్రారంభించారు కాబట్టి పూర్తికాని కొత్త లైన్స్ పూర్తి చేయాలి గృహజోతి స్కీమ్ ఉచిత కరెంట్ మండలం లో వున్న పేదలకు అందరికి అందే లాగా చర్యలు తీసుకోవాలి పోల్ కి పోల్ కి మధ్యలో దూరం ఉండి కేబుల్స్ కిందకు వేలాడే చోట మిడిల్ పోల్స్ వేయాలి అని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు సమర్పించారు అన్ని సమస్యల ను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారుమండల కేంద్రంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం దుమ్ముగూడెం మండలం లక్షీ ్మనగరం గ్రామంలో తరచు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుం దని విద్యుత్ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలంటూ లక్ష్మీనగరం గ్రామానికి చెందిన గ్రామస్తులు వినియోగదారుల సదస్సులో వినతి పత్రాన్ని సమర్పించారు మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు విద్యుత్ సరఫరా అంతరాయం తో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వ్యాపారస్తులు దుకాణదారులు విద్యుత్ అంతరా యం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని సదస్సు దృష్టికి తీసుకువెళ్లారు ఈ సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు చైర్మన్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ శాఖ ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు

## గణపతి మండపాల్లో మహిళల కుంకుమ పూజలు

**కొత్తగూడెం టౌన్ ,ప్రభాతవార్త ,సెప్టెంబర్ 18**



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని పలు మండపాల వద్ద శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఏ పవర్ హౌస్ బస్తీలోని ఎండీ క్యాటరర్స్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపంలో ఈ పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వరలక్షీ ్మ దేవి ప్రతిమలను ఉంచి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. సాక్షాత్తు అష్టలక్ష్మి స్వరూపంగా భావించి ఇంటి మహాలక్ష్మిగా పూజించడం విశేషం. ఈ ఏడాది అమ్మవారి ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయ వంతం చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

**రెవెన్యూ సిబ్బంది ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి**

**సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

**భద్రాచలం, సెప్టెంబరు 18(ప్రభాతవార్త)**



వివిధ సమస్యల పరిష్కారం కోసం ఎంతో నమ్మకంతో సబ్ కలెక్టర్, తహసీల్దార్ కార్యాల యాలకు వచ్చే ప్రజల సమస్య లను త్వరితగతిన పరిష్కరిం చాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలను మర్యాదపూర్వకంగా పలకరించి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సిబ్బంది జాప్యం చేయకుండా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను నిబంధనల మేరకు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల సమస్యలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యాలయ ప్రాంగణాల్లో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు పేరుకుపోకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని మృనాల్ శ్రేష్ట అన్నారు. కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ రవికుమార్, డీటీ బాలకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ రామ్‌నాయక్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి.. కరువును తరిమికొట్టాలి!

**పంట కుంటల నిర్మాణాలతో భూగర్భ జలాలకు ఊతం..**

**రైతులకు డీఆర్డీఏ ఏపీడీ విజయభాస్కర్‌రెడ్డి పిలుపు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలని డీఆర్డీఏ ఏపీడీ విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. తెలంగాణ జలసిరి పథకంలో భాగంగా రైతులు తమ పొలాల్లో విస్తృతంగా పంట కుంటలు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీ లక్ష్మీపురం తండాలో రైతు గుగులోత్ బావ్‌సింగ్ పొలంలో చేపట్టిన పంట కుంట నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు, ఎనిమిది మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు పంట కుంటల నిర్మాణంపై అవగాహన కల్పించారు.“ప్రతి పొలానికి ఒక పంట కుంట.. ప్రతి ఊరికి ఒక ఊట కుంట.. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంట” అనే లక్ష ్యంతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలకు జలసిరి పథకంపై పూర్తి అవగాహన కల్పించి పంట కుంటల నిర్మాణం విస్తృతంగా జరిగేలా క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల వద్ద కొలతలు ఎలా వేయాలి, మార్కింగ్ ఎలా ఇవ్వాలి, కూలీలకు రోజువారీ వేతనం అందేలా పనులను ఎలా నిర్వహించాలనే అంశాలపై సిబ్బందికి వివరించారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి నీటి చుక్కను సంరక్షిస్తూ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు, సిబ్బంది, రైతులు సమష్టిగా కృషి చేయాలని విజయభాస్కర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, డీఆర్డీఏ టెక్నికల్ వింగ్ ఎంపీకేపీ రాజు, ఈసీ నాగరాజు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పింఛన్ వెరిఫికేషన్



**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్18:**

తుర్రవారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల అర్హత పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అందించేందుకు చేపడుతున్న ప్రక్రియలో భాగంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెరిఫికేషన్ ఆఫీసర్, అశ్వాపురం సూపరిటెండెంట్ పిచ్చేశ్వరరావు దరఖాస్తుదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి లబ్ధిదారులను, వారు సమర్పించిన అర్హత పత్రాలను పరిశీలించారు. దరఖాస్తులో పొందుపరిచిన వివరాలు, సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి అర్హతకు సంబంధించిన వివరాలను నమోదు చేశారు. లబ్ధిదారులు తమకు సంబంధించిన అవసరమైన పత్రాలను అధికారులకు అందజేసి, వెరిఫికేషన్ ప్రక్రియకు సహకరించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలను పరిశీలించి, అర్హులైన వారికి పింఛన్ అందేలా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపట్టడంతో లబ్ధిదారులకు కూడా వెరిఫికేషన్ ప్రక్రియ సులభతరంగా మారింది. ఈ కార్యక్రమంలో తుర్రవారిగూడెం సర్పంచ్ కుంజా జాన్, ఉప సర్పంచ్ ధారావత్ హర్ష నాయక్, పంచాయతీ కార్యదర్శి యాకుబ్ దాసు, మండల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కరువు నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:**



అశ్వాపురం మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులపై సమగ్ర క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు తక్షణమే ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అ ఖిలభారత రైతుకూలి సంఘం మండల కార్యవర్గం డిమాండ్ చేస్తూ అశ్వాపురం తహసీల్దార్ సూర్య ప్రకాష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షురాలు పెదగోని ఆదిలక్ష్మి మాట్లాడుతూ మండలంలో పంటల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించి,పంట నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులకు తగిన పరిహారం అందించాలని కోరారు.రైతులపై ఉన్న అప్పుల ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు,ఉపాధి హామీ పథకం కూలీలకు రోజుకు రూ.600 కూలి, ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని కోరారు.వ్యవసాయ కూలీలకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని, బ్యాంకు రుణాల విషయంలో ఉపశమన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువుతో పాటు ఇతర చెరువులు, కుంటలను సీతారామ ప్రాజెక్టు నీటితో నింపి, సాగునీటి కొరతను అధిగమించేందుకు శాశ్వత ప్రాతిపదికన కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## ఇంటింటికి తిరుగుతూ నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు

**కారేపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీలో పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామని ఇందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పరిసరాల్లో నిల్వ నీటిని తొలగించడంతోపాటు ఛీమా పాస్ పిచికారి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గుగులోతు సుజాత పంచాయతీ కార్యదర్శి ఎం అశోక్ అన్నారు. పాటిమీది గుంపు గ్రామపంచాయతీలో దోమల నివారణకి వివిధ రకాలైన పారిశుధ్య కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు.. అలాగే వీధిలైట్లు కొనుగోలు చేసి అన్నిచోట్ల వీధి లైట్లు అమర్చడం తో పాటు పాఠశాల పరిసరాలు శుభ్రం చేశారు.. అంగన్వాడి సెంటర్ సర్పంచ్ తో కలిసి సందర్శించి రికార్డులు పరిశీలించారు. .ఈ సందర్భంగా సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగా ఇటీవల బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు దోమల నివారణ మందు స్ప్రే చేసినట్టు తెలిపారు. ప్రధానంగా స్థానికులు తమ పరిసరాలు పరిశుభ్రత మంచిగా ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఇండ్లలో నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్లు వేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారుతండ గ్రామ పంచాయతీ లో ఇంటింటికి తిరిగి డ్రై డే నిర్వహించడంతో పాటు నీరు ఆగి ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం ఛీమాపాస్ స్ప్రే చేశారు ఈ కార్యక్రమం లో . పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలచెరువు ఆయకట్టు రైతులపై నిర్లక్ష్యం వీడాలి

**తక్షణమే గోదావరి జలాలు అందించాలి**

**రైతు సంఘం మండల అధ్యక్షుడు**

**బద్దం సాంబిరెడ్డి డిమాండ్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 18;**

తుమ్మలచెరువు ఆయకట్టు రైతులపై నిర్లక్ష్యం వీడి వెంటనే గోదావరి జలాలు అందించాలని అశ్వాపురం మండల రైతు సంఘం అధ్యక్షుడు బద్దం సాంబిరెడ్డి డిమాండ్ చేశారు. తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలో సాగు పనులు పూర్తయినప్పటికీ నీరు అందక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.శుక్రవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ తలాపున గోదావరి జలాలు ఉన్నప్పటికీ అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.దీనికి పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. తుమ్మలచెరువు ప్రాంత రైతులకు సాగునీరు అందించాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉందని తెలిపారు. 2004కు ముందు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మహాప్రస్థానం పాదయాత్ర సందర్భంగా అశ్వాపురం మండలంలోని



కుమ్మరిగూడెం ప్రాంతంలో గోదావరి నదిపై ఉన్న సర్ ఆర్థర్ కాటన్ నిర్మాణాలను పరిశీలించి,ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరగాలంటే సాగునీటి ప్రాజెక్టు అవసరమని డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా రైతుల సాగు భూములకు గోదావరి జలాలు చేరలేదన్నారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తుమ్మలచెరువు ఆయకట్టుకు అందించేందుకు అవసరమైన సబ్ కాలువలు, పంపిణీ వ్యవస్థ పనులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా వివిధ ప్రాంతాలకు సాగునీటి ప్రయోజనాలు కల్పించే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నప్పటికీ, తుమ్మలచెరువు ఆయకట్టు రైతులకు నీరు అందే విషయంలో ఇంకా స్పష్టత అవసరమని అన్నారు.తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలో సుమారు 10 వేల ఎకరాలకు పైగా సాగు జరిగే అవకాశం ఉందని,ఈ భూములకు సాగునీరు అందితే వేలాది రైతు కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం హామీలు ఇచ్చి,రైతులను ఎదురుచూపుల్లో పెట్టొద్దన్నారు.తుమ్మలచెరువుకు గోదావరి జలాలను అందిస్తామని స్థానిక ప్రజాప్రతినిధులు,మంత్రులు రైతులకు హామీలు ఇచ్చారని బద్దం సాంబిరెడ్డి అన్నారు.ట్రయల్ రన్ అనంతరం కూడా ఆయకట్టు రైతులకు నిరంతరంగా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని,నాట్లు పూర్తయిన సమయంలో పంటలకు నీటి అవసరం అత్యంత కీలకమని,ఈ సమయంలో నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని,తుమ్మల చెరువును గోదావరి జలాలతో నింపి, ఆయకట్టు కాలువలకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల సమస్యను పరిష్కరించాలని, నీటి విడుదలకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.తుమ్మలచెరువు ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే వరకు రైతుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డిపిఓ

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:**

విద్యార్థులకు స్వచ్ఛ పాఠశాల-పరిశుభ్రతపై అవగాహన నమొండికుంట: జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) అనూష వివిధ గ్రామపంచాయతీల పర్యటనలో భాగంగా మొండికుంట గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించడంతో పాటు గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ షెడ్,వైకుంఠ ధామం,పల్లె ప్రకృతి వనం తదితర ప్రాంతాలను డిపిఓ అనూష పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ,తడి-పొడి చెత్త వేరు చేయడం,పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలపై సంబంధిత సిబ్బందికి



సూచనలు చేశారు.ఈ సందర్భంగా మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య డిపిఓ అనూషను ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను సర్పంచ్ డిపిఓకు వివరించారు.విద్యార్థులకు స్వచ్ఛ పాఠశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొండికుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులను గ్రామంలోని డంపింగ్ షెడ్‌కు తీసుకెళ్లి తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసే విధానం, చెత్తను సక్రమంగా నిర్వహించడం, వ్యర్థాలను పునర్వినియోగం చేయడం,వర్మీ కంపోస్ట్ తయారీ విధానం వంటి అంశాలను ప్రత్యక్షంగా వివరించారు.పరిశుభ్రమైన పాఠశాల, పరిశుభ్రమైన గ్రామం కోసం ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.ఇంటి వద్ద కూడా చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటును పెంపొందించుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, పరిశుభ్రతపై చిన్ననాటి నుంచే అవగాహన కలిగి ఉండటం వల్ల భవిష్యత్తులో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు,ఉప సర్పంచ్ శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంధ్య, ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:**

అశ్వాపురం వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వ విఘ్నేశ్వర స్వామి 27వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. కుంకుమ పూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని కుంకుమ పూజలో పాల్గొని తమ కుటుంబాలకు



ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.మహిళలు సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ పూజా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వార్షికోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అశ్వాపురం వర్తక సంఘం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, ప్రసాదం, క్యూలైన్ల తదితర ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. కుంకుమ పూజా కార్యక్రమం ప్రశాంతంగా ముగియడంతో నిర్వాహకులు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఉత్సవ కార్యక్రమాల్లో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# కన్నవారి కన్నీళ్లకు..కాంక్రీట్ గోడలే అడ్డా?

**అమ్మానాన్నల చెమటతో కట్టిన భవనాలు..**
**వారికే మిగులుతున్న ఒంటరితనం.**
**ఉరుకుల పరుగుల జీవితంలో**
**మరుగునపడుతున్న మానవ సంబంధాలు.**
**వృద్ధాప్యంలో తోడు కోసం ఎదురుచూపులు..**
**ప్రశ్నార్థకంగా మారుతున్న కుటుంబ విలువలు.**

ఏన్కూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త




"నన్ను వదిలి వెళ్లొద్దు నాన్నా.."ఒకప్పుడు తండ్రి చేయి విడిచి పాఠశాలకు వెళ్లలేక పసివాడు పలికిన మాటలివి. కాలం గడిచింది..అదే పసివాడు పెరిగాడు.ఉన్నత చదువులు చదివాడు.ఉద్యోగం సంపాదించాడు.ఆస్తులు కూడ బెట్టాడు.బహుళ అంతస్తుల భవనం నిర్మించుకున్నాడు.కానీ.. జీవిత ప్రయాణంలో తనకు నడక నేర్పిన అమ్మా నా న్నలను మాత్రం ఒంటరిగా వదిలేస్తున్నాడు.చివరికి వృద్ధాశ్రమం గడపకు చేర్చుతున్న ఘటనలు కుటుంబ బంధాల పై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.చెమట చుక్కలతో భవిష్యత్తుకు పునాది :పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ జీవితాలను త్యాగం చేస్తారు.పగలు..రాత్రి తేడా లేకుండా శ్రమిస్తారు. తమ అవసరాలను పక్కనపెట్టి పిల్లల చదువులు..ఉద్యోగాలు..వివాహాల కోసం సంపాదించిన ప్రతి రూపాయినీ ఖ ర్చు చేస్తారు.బిడ్డలు ఉన్నత స్థాయికి ఎదగడమే తమ జీవిత లక్ష్యంగా భావిస్తారు. అలా అమ్మానాన్నల చెమట చు క్కలతో ఎదిగిన బిడ్డలు..నేడు ఆధునిక జీవన శైలిలో పడి కన్నవారికి దూరమవుతున్నారనే ఆవేదన వ్యక్తమవు తోంది.ఉద్యోగాలు..వ్యాపారాలు..విదేశీ ప్రయాణాలు..ఆస్తుల సంపాదన..ఇలా జీవితం ఉరుకులు పరుగులు తీ స్తుండటంతో వృద్ధ తల్లిదండ్రులకు సమయం కేటాయించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఆధునికత పెరిగింది.. ఆప్యాయత తగ్గిందా?ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో పెద్దల మాటకు విలువ ఉండేది.ఇంట్లో తాతయ్య.. నానమ్మ..అమ్మమ్మ..తల్లిదం డ్రులు..పిల్లలు కలిసి ఉండేవారు.కష్టసుఖాలను పంచుకునేవారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి.చిన్న కుటుంబా లు..ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రాంతాల్లో నివాసం..విదేశీ అవకాశాలు..ఇలా కుటుంబ సభ్యుల మధ్య భౌతిక దూరం పెరుగుతోంది.కాంక్రీట్ భవనాలు పెరుగుతున్న కొద్దీ..మనుషుల మధ్య ఆత్మీయత తగ్గుతోందా? అనే ప్రశ్న ఉత్పన్న మవుతోంది."నన్ను ఈ ఒంటరితనంలో వదలొద్దు.."వృద్ధాప్యం అంటే శరీరం బలహీనపడే దశ మాత్రమే కాదు.. మనసుకు తోడు అవసరమయ్యే దశ. జీవితమంతా పి ల్లల కోసం పరుగెత్తిన తల్లిదండ్రులు చివరి దశలో పిల్లల నాలుగు మాటల కోసం ఎదురుచూస్తుంటారు.పిల్లలు ప క్కన లేకపోయినా..కనీసం రోజుకు ఒక్కసారి ఫోన్ చేసి పలకరించాలని..తమ కష్టసుఖాలు అడిగి తెలుసుకోవాల ని ఆశిస్తారు.కానీ ఆ పలకరింపు కూడా దూరమైతే..ఒంటరితనం వారిని మరింత కుంగదీస్తుంది.వృద్ధాశ్రమం గడప వద్ద పిల్లలు వెళ్లిపోతున్నప్పుడు..మాటలు రాకపోయినా ఆ తల్లిదండ్రుల కళ్లలో కనిపించే కన్నీళ్లు ఎన్నో ప్రశ్నలు వే స్తాయి.డబ్బుతో కొనలేని సంపద..అమ్మానాన్నల ప్రేమ :ఎన్ని కోట్లు సంపాదించినా..ఎన్ని భవనాలు నిర్మించినా..ఎలాంటి హోదా పొందినా..తల్లిదండ్రుల ప్రేమకు అవి సాటి రావు.మన చిన్ననాటి కన్నీళ్లను తుడిచిన చేతులు..మనం పెద్దవాళ్లమయ్యాక తమ కన్నీళ్లను తామే తుడుచుకో వాల్సి వస్తే అంతకంటే విషాదం మరొకటి ఉండదు.విజయం అంటే కేవలం ఆస్తులు..అంతస్తులు కాదు..మన కోసం జీవితాన్ని అర్పించిన తల్లిదండ్రుల ముఖంలో చిరునవ్వు చూడగలగడమే అసలైన విజయం.చివరి దశలో కావాల్సింది.. ఆసరా :పిల్లల భవిష్యత్తు కోసం తమ జీవితాలను ధారపోసిన తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో కావాల్సింది పెద్ద పెద్ద భవనా లు కాదు..ఆప్యాయత. ఖరీదైన బహుమతులు కాదు..నాలుగు ప్రేమ మాటలు..డబ్బు కాదు..తోడు.అందుకే మ నం ఒక్కసారి వెనక్కి తిరిగి చూడాలి.మన చేయి పట్టుకుని నడక నేర్పిన అమ్మానాన్నలు ఇప్పుడు మన చేయి కో సం ఎదురుచూస్తున్నారా? అని ఆలోచించాలి..మన విజయాల వెనుక వారి చెమట ఉంది..మన చిరునవ్వుల వె నుక వారి త్యాగం ఉంది.అలాంటి కన్నవారి చివరి ప్రయాణం మాత్రం ఒంటరిదిగా మారకూడదు.అమ్మా నాన్నలను కాపాడుకోవడం బాధ్యత మాత్రమే కాదు..మనిషిగా మనకు మిగిలిన అసలైన మానవీయ ధర్మం.

## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

కామేపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు



కావాలని కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమ పిలుపునిచ్చా రు. గరిడేపల్లి, జగన్నాథతండా గ్రామ పంచాయతీలలో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసం సదస్సులో ప్రసంగించారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, శిశు పెరుగుదలపై అవగాహన



కల్పించారు. .పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని కోరారు.పిల్లల పోషణ, శారీరక,మానసిక పెరుగుదలకు మొదటి 1000 రోజులు అత్యంత కీలకమైనవని ఆమె పేర్కొన్నారు.ఈ కాలంలో తల్లితో పాటు తండ్రి కూడా చురుకైన భాగస్వామ్యం వహిస్తూ, బిడ్డ ఆరోగ్యకరమైన పెరుగుదలకు అవసరమైన పోషకాహారం,సంరక్షణ అందించాలని సూచించారు. జగన్నాథతండా గ్రామ పంచాయతీలో రేపల్లె వాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు శ్రీమంతాలు నిర్వ హించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో గోవింద్రాల సూపర్‌వైజర్ వరలక్ష్మి, ముచ్చర్ల సూపర్ వైజర్ విజయలక్ష్మి,గరిడేపల్లి, బర్లగూడెం అంగన్‌వాడీ టీచర్లు,పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, జగన్నాథతండా సర్పంచ్ బానోత్ దీను,వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..

కొణిజర్ల సెప్టెంబర్ 18ప్రభాత వార్త:

పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని స్థానిక సర్పంచ్ గడల కళావతి,ఎంపీడీవో వర్ష , సిడిపిఓ కమల ప్రియ పేర్కొన్నారు. మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమమం సీడీపీఓ కమల ప్రియ అధ్యక్షతన తనికెళ్ళ గ్రామ రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ 9వ రాష్ట్రీయ పోషన్ మహా "మన అంగన్వాడీ మన బాధ్యత" అనే థీమ్ తో నెల రోజుల ఆహార వైవిధ్యం గురించి వివరించారు. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల పై అవగాహనా అంగన్ వాడీ కేంద్రాల్లో తాజాగా వండిన వేడి భోజనం అందించటం జరుగుతుందన్నారు. తల్లి తండ్రులు సంరక్షకులుకు అవగాహన పోషణ సమావేశాలు ముఖ్యంగా తండ్రుల భాగస్వామ్యం, బాల్య వికాశానికి పోషణ ప్రారంభ ప్రేరణ, పీఎంఎంవీవైపై అవగాహ నకార్యక్రమం 5 థీమ్స్ తో నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ పిల్లల పోషణ సంరక్షణలో తల్లి తండ్రుల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలని అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువలు తో కూడిన ఆహారం అందిస్తారని తెలిపారు. తనికెళ్ళ గ్రామ సర్పంచ్ అంగన్వాడీ లో అందించే ఆహారము గర్భిణీ, బాలింతలు, పిల్లలు తీసుకోవడము వలన వారు రోజు తీసుకొనే ఆహారములో ఉండే పోషక విలువలు లోపం లేకుండా భర్తీ అవుతుందని, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం పప్పులతో, గుడ్డు తో, పాలతో చేసిన వంటకాలు, అంగన్వాడీ కేంద్రంలో అందించే ఆహారం మెనూ ఎగ్జిబిషన్, గర్భిణీ ని ఆహ్వానించడం, వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి ప్రదర్శన నిర్వహించారు. 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం, గర్భిణీలు ఆహ్వానించడం కార్యక్రమాలను నిర్వహించాము. ఆహారము, ఆరోగ్యం విషయములో శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్ డి.రాజ్యలక్ష్మి, డి.అరుణ, కే.జ్యోతి హెచ్.వీ రోజరాణి ఆంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.





# న్యూ శాయంపేట గుట్టల్లో మళ్లీ గుడారాలు!

**ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులు?**
**అధికారుల అలసత్వమే అండగా మారుతోందా?**
**గుడిసెలు వెలుస్తున్నా పట్టించుకోని యంత్రాంగం!**

ప్రభాతవార్త సుబేదారి:

న్యూ శాయంపేట గుట్టల్లో మళ్లీ గుడారాలు, గుడిసెలు వెలుస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూముల పరిరక్షణకు



అధికారులు తీసుకుంటున్న చర్యలపై స్థానికుల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో తొలగించిన ప్రాంతాల్లోనే తిరిగి గుడిసెలు ఏర్పాటు అవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ భూములను కాపాడాల్సి న రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఎందుకు చేపట్టడం లేదనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గుడారాలు, గుడిసెలు ఏర్పడుతున్న సమయంలోనే గుర్తించి చర్యలు తీసుకోవాల్సి న యంత్రాంగం స్పందించకపోవడానికి కారణమేంటి? అక్రమ ఆక్రమణలకు ఎవరైనా అండదండలు అందిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గుట్టలపై గుడిసెలు పుట్టుకొస్తున్నా.. అధికారులు మాత్రం మౌనంగా ఉండటం వెనుక ఆంతర్యమేంటి? ప్రభుత్వ భూముల సరిహద్దులను గుర్తించి, ఆక్రమణలకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సి న అవసరం ఉంది.

## హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

పరకాల సెప్టెంబర్ 18 (ప్రభాత వార్త )

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి సమాజంలో విద్వేషాలు రెచ్చగొడుతున్న హమారా ప్రసాద్‌పై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం ఆయన సాగించిన పోరాటం చిరస్మరణీయమన్నారు. అటువంటి మహనీయుడిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం, ఆయనను కల్పిత నాయకుడిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం తీవ్రంగా అభ్యంతరకరమన్నారు.భారత రాజ్యాంగం ద్వారానే తమకు అన్ని హక్కులు వచ్చాయని, రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నామని అన్నారు. రాజ్యాంగ నిర్మాతను అవమాన పరుస్తున్నా,అంబేద్కర్ పై అవాకులు మాట్లాడుతున్న వారు మనువాదులు వదిలే మెతుకులకు ఆశపడుతున్న కిరాయి మనుషులేనని తెలిపారు. రాష్ట్ర హోం మంత్రిగా రేవంత్ రెడ్డి తన బాధ్యతలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవులనుభవిస్తున్న రాజ్యాంగ నిర్మాతలకు అవమానం జరుగుతుంటే మౌనమెట్ల వహిస్తారని ఏకు శంకర్ ప్రశ్నించారు.

# ప్రతిపక్షాల ఉచ్చులో పడకండి

**శ్రీనివాసనగర్ ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది**

**న్యాయపరమైన అంశాలను ప్రజలు గుర్తించాలి**

**ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి**

ఖమ్మం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

ఖమ్మం శ్రీనివాసనగర్ ప్రాంతంలోని 80 అడుగుల రోడ్డు విస్తరణకు సంబంధించిన అంశంపై ప్రజలు వాస్తవాలను తెలుసుకుని, ఎలాంటి అపోహలు , భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అన్నారు. 2022లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు 80 అడుగుల రోడ్డు విస్తరణకు సంబంధించి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన నేపథ్యంలో వచ్చిన కోర్టు తీర్పును జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాలను సంబంధిత హక్కుదారులకు తెలియజేసే ప్రక్రియలో భాగంగా సుమారు 680 ఇళ్ల హక్కుదారులకు నోటీసులు జారీ చేసినట్లు వివరించారు. అయితే, జిల్లా కలెక్టర్ తరఫున కోర్టుకు సమర్పించిన సమాధానంలో ప్రాంతంలోని వాస్తవ పరిస్థితులు, గతంలో ప్రభుత్వం అక్కడి ప్రజలకు పట్టాలు/హక్కు పత్రాలు మంజూరు చేసిన అంశాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్లు దీపక్ చౌదరి పేర్కొన్నారు. కోర్టు వ్యవహారంలో నోటీసులు రావడం మాత్రమే ఇళ్లను వెంటనే కూల్చివేస్తారనే అర్థం కాదు. హక్కుదారులకు న్యాయపరమైన మార్గాలు ఉన్నాయి. అవసరమైతే వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమ హక్కుల పరిరక్షణ కోసం అప్పీల్ చేసుకోవచ్చు అన్నారు. ప్రజలకు పూర్తి వాస్తవాలను వివరించకుండా భయాందోళనలకు గురిచేయడం సరైన విధానం కాదు” అని ఆయన అన్నారు. ప్రజలను రోడ్లపైకి తీసుకువచ్చి, సమస్యకు న్యాయపరమైన పరిష్కారం కనుగొనే బదులు రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని ఉపయోగించుకోవడం వల్ల స్థానిక ప్రజలు మరింత ఆందోళనకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. పేదల ఇళ్ల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉంది”పేదల ఇళ్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తోందని దీపక్ చౌదరి తెలిపారు. పేదల ఇళ్లు ఒక్కటి కూడా అనవసరంగా కదలడానికి వీలు లేదని మంత్రి స్పష్టంగా చెప్పారని, ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌కు కూడా ఆ విషయాన్ని తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇళ్లకు సంబంధించిన న్యాయపరమైన అంశం ఏదైనా ఉంటే, హక్కుదారులకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా ఉంటారని తెలిపారు. ప్రజలు ఎవరైనా చెప్పిన మాటలను మాత్రమే నమ్మకుండా, అధికారిక నోటీసులు, కోర్టు ఆదేశాలు, ప్రభుత్వ సమాధానాలు వంటి పత్రాలను పరిశీలించాలని, తమ ఇళ్ల విషయంలో ఏ నిర్ణయం తీసుకునే ముందు న్యాయ నిపుణుల సలహా తీసుకోవాలని భయపడాల్సిన అవసరం లేదని దీపక్ చౌదరి అన్నారు. శ్రీనివాసనగర్ ప్రజలు సంయమనం పాటించి, చట్టపరమైన ప్రక్రియపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. ప్రజల ఇళ్లకు, హక్కులకు సంబంధించిన సమస్యలో ప్రజలకు వాస్తవ సమాచారం అందించడం, న్యాయపరమైన పరిష్కారం కోసం కృషి చేయడమే ముఖ్యమని స్పష్టం చేశారు.



## ఫైనల్ కు చేరుకున్న ఖమ్మం అర్బన్ మండల బాలికల క్రీడలు

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 18(ప్రభాత వార్త )



అర్బన్ మండల బాలికల క్రీడలలో ఫైనల్ కు చేరుకున్న ఖమ్మం అర్బన్ విద్యార్థులు. ఖమ్మం అర్బన్ మండల్ నార్త్ లెవెల్ గేమ్స్ మీట్ లో బాలికల అండర్ 14, 17 క్రీడలను ఎంఈఓ శైలజా లక్ష్మి ్మ కన్వీనర్ ఎండి అబుద్ అలీ ప్రారంభించారని ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు ఖమ్మం అర్బన్ మండలం నార్త్ లేవల్లోని ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినీలు అండర్ 14, 17 , బాలుర కబడ్డీ కోకో వాలీబాల్ మొత్తం 106 టీములకు గాను 848 మంది విద్యార్థులు పాల్గొనడం క్రీడా స్ఫూర్తి కి నిదర్శనంగా జిల్లా స్థాయి క్రీడలకు మించి క్రీడల్లో పాల్గొనుటకు వచ్చిన బాలికలకు శుభాకాంక్షలు తెలియజేసి, గెలుకోటములని స్పోర్టివ్ గా తీసుకోవాలని వారు సూచించారు. అండర్ 14 వాలీబాల్ ఫైనల్ కు బ్లూమింగ్ మైండ్, గోర్కి స్కూల్ అండర్ 17 ఇయర్స్ వాలీబాల్ ఫైనల్స్ బ్లూమింగ్ మైండ్ వర్సెస్ టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ టేకులపల్లి ఫైనల్ కి చేరుకున్నాయి, 14 ఇయర్స్ కోకో న్యూ విజన్ బ్లూమింగ్ మైండ్, పాండురంగాపురం టిజిఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ డైట్ కోర్కి స్కూల్ మైండ్ సెమి ఫైనల్ కు చేరుకున్నాయి, అండర్ 17 ఇయర్స్ గర్ల్స్ కోకో, ఈగ్నైట్ టేకులపల్లి, ఎస్ ఎఫ్ ఎస్ బ్లూమింగ్ మైండ్లు రోటరీ నగర్, బరిలో నిలిచి ఉన్నాయి, కబడ్డీ అండర్ 14 ఇయర్స్ గర్ల్స్ జడ్పిహెచ్ఎస్ మల్లెమడుగు ఇగ్నైట్, టేకులపల్లి కోర్కి సెమీఫైనల్కు చేరుకున్నాయి 199 2026 బాయ్స్ అండ్ గర్ల్స్ ఫైనల్స్ నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు, మండల కమిటీ సభ్యులు నాగుల్ మీర , రాము నాగ ప్రసాద్ , రోజ, సంపత్ కుమార్, విజయ కుమారి, మరియు పిడి పిఇటిలు నాగేశ్వరరావు, నరసయ్య కోకో నేషనల్ రేఫరి, సత్యనారాయణ కబడ్డీ నేషనల్ రేపరీ, మరియు ఆర్గనైజింగ్ పిడీలు సంపత్ కుమార్ వెంకటేశ్వర్లు శంకర్ తులసి ప్రైవేట్ స్కూలు పిఈటి ,పి డి లు పూర్తి సహకారం అందించి టోర్నమెంట్ విజయం కావడానికి సహకారం అందించారని సెక్రటరీ బి కృష్ణయ్య తెలియజేశారు.

## 22ఎ జాబితా ను బయట పెట్టాలి

**టి డి పి నాయకులు మల్లెంపాటి అప్పారావు**

ఖమ్మం అర్బన్, సెక్టెంబర్ 18(ప్రభాత వార్త )

కాంగ్రెస్ ప్రభుత్వం 22ఎ జాబితాను బయట పెట్టకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నాడని టీడీపీ నాయకులు మల్లెంపాటి అప్పారావు ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు మల్లెంపాటి అప్పారావు మాట్లాడుతూ...ప్రజలకు సంబంధించిన లక్షలాది ఎకరాల భూములు 22 ఏ జాబితాలో ఎందుకు పెట్టారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పకుండా డొంక తిరుగుడుగా కేసీఆర్ కుటుంబ ఆస్తుల గురించి చర్చలేపి తప్పించుకోవడాన్ని తెలుగుదేశంపార్టీ తరపున ఖండిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా రేవంత్ రెడ్డి కుటుంబ ఆస్తుల మీద ఆరోపణలు చేస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తప్పించుకు తిరుగుతుందని. ఈ రెండు పార్టీలు వారివారి ప్రభుత్వ హయాంలో 22ఏ జాబితాను అడ్డం పెట్టి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని వారి అక్రమ సంపాదనలు బయటికి రాకుండా కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు ఒకరి మీద మరొకరు డమ్మీ పోరాటం చేస్తున్నారని. ఈ డమ్మీ చర్చలు ఒకరి భూముల వద్దకు మరొకరు పోవడం కాకుండా ప్రభుత్వ అధికారులతో కాకుండా హై కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీ ఎందుకు వేయడం లేదు ఈ విధముగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పీడిస్తుంటే, ప్రజల పక్షాన నిలబడి నిషేధిత జాబితాలోని భూములు విడుదల చేయాలని పోరాటం చేయకుండా బిజెపి పార్టీ చోద్యం చూస్తోందని అన్నారు, ఈ విధముగా రైతుల భూముల విషయంలో కాకుండా కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న డైవర్షన్ రాజకీయాలను మానుకుని నిషేధిత జాబితాలో అక్రమంగా చేర్చబడిన రైతుల భూములు విడుదల చేయాలని తెలుగుదేశంపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు, ఈ సమావేశంలో తెలుగుదేశంపార్టీ పాలేరు నియోజక వర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, సింగల్ విండో చైర్మన్ గడిపూడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కర్నాటి అశ్విని కుమార్, రాయల కోటేశ్వర్రావు, కామినేని శ్రీనివాస రావు, పెమ్మసాని హరీష్, పరిటాల నాగార్జున, మల్లెంపాటి లహరిన్, వల్లోజి రాము పాల్గొన్నారు.




## తెలంగాణ ఆర్టీసీ కార్మికుయూనియన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 18.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో గుర్తింపు యూనియన్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్, ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాయి. యూనియన్‌ను ఎన్నుకునేందుకు గాను రిటర్నింగ్ అధికారి, హైదరాబాద్ (జంట నగరాల) జాయింట్ లేబర్ కమిషనర్ శుక్రవారం ఈ ఎన్నికల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించారు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 9వ తేదీన పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 17న ఓట్ల లెక్కింపు పూర్తి చేసే ఫలితాలను వెల్లడిస్తారు. ఎన్నికల పూర్తి షెడ్యూల్ వివరాలు:సెప్టెంబర్ 21 (సోమవారం): పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న యూనియన్లు సమ్మతి పత్రాలను (విల్లింగ్ నెస్) సమర్పించడం. సెప్టెంబర్ 22 (మంగళవారం): ఆయా డిపో మేనేజర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను సంబంధిత జిల్లాల డిప్యూటీ రిటర్నింగ్ అధికారులకు (డీసీఎల్ఎస్) అందజేయడం, యూనియన్ల నుంచి అభ్యంతరాలు కోరడం. సెప్టెంబర్ 24 (గురువారం): ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు ఆఖరి తేదీ. సెప్టెంబర్ 25 (శుక్రవారం): సంబంధిత డిపో మేనేజర్లు/యూనిట్ అధికారులతో చర్చించి అభ్యంతరాలను పరిష్కరించి తుది రూపు ఇవ్వడం. సెప్టెంబర్ 26 (శనివారం): పోటీ చేసే యూనియన్లకు తుది ఓటర్ల జాబితా పంపిణీ, పోటీలో ఉండే యూనియన్లకు గుర్తుల కేటాయింపు, జిల్లాల డీసీఎల్లు తుది ఓటర్ల జాబితాను ప్రధాన రిటర్నింగ్ అధికారికి సమర్పించడం. సెప్టెంబర్ 29 (మంగళవారం): పోటీ చేసే యూనియన్లు నమూనా బ్యాలెట్ పత్రాలను (డమ్మీ బ్యాలెట్ పేపర్స్ ) డీసీఎల్ వద్ద నుంచి సేకరించడం. అక్టోబర్ 09 (శుక్రవారం): పోలింగ్ తేదీ (ఉదయం 5:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు). పిఆర్వో ఎఫ్అక్టోబర్ 14 !! 15: పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ. అక్టోబర్ 17 (శనివారం): ఫలితాల ప్రకటన. భద్రత, ఏర్పాట్లపై దృష్టి.. ఈ ఎన్నికల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్న టి జి ఆర్ టి సి స్టాఫ్ !! వర్కర్స్ ఫెడరేషన్, ఎంప్లాయిస్ యూనియన్, కార్మిక సంఘ్, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ సహా గుర్తింపు పొందిన ప్రధాన కార్మిక సంఘాలకు రిటర్నింగ్ అధికారి ముందస్తు నోటీసులు పంపారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛిత సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీకి కూడా విజ్ఞప్తి చేశారు.




## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న తాజా మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి

ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 18 (ప్రభాస్ వార్త )



అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని నాలుగో డివిజన్ మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి అన్నారు. శుక్రవారం 4వ డివిజన్ పాండురంగాపురంలో బాల గణపతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అన్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 5 సంవత్సరాలుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నా దృష్టికి ఎ సమస్య వచ్చిన దానిని పరిష్కరించే వరకు కృషి చేసి నా ధర్మాన్ని నిర్వర్తించానాని అన్నారు. తొలుత గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమేష్ మధు. లక్ష్మణ్. అనిల్. కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండాలో ఘనంగా అన్నదానం.

బయ్యారం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18.

బయ్యారం మండలంలోని జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో శుక్రవారం వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత తన్నీరు శ్రీనివాసరావు, సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం అత్యంత పవిత్రమైనదని, గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జూలకంటి సీతారాం రెడ్డి, ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు, వినాయక మండలి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వర్షాభావంతో మండలంలో కరువు ఛాయలు

**ఏఐకేఎంఎస్ ఆదుకోవాలంటున్న రైతన్నలు**

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలో వర్షాభావ పరిస్థితులు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని. సాధారణ వర్షపాతం కంటే 50 శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడంతో విత్తిన పంటలు ఎండిపోతున్నాయని, కౌలు రైతులు మరింత నష్టపోతున్నారని, కూలీలకు పనులు లేక పూట గడవడం కష్టంగా మారిందని అఖిల భారత రైతు కూలీ సంఘం (తి.రీలీళీ) మండల అధ్యక్షులు కొమరం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పూనెం రంగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ డీటీ బద్రు నాయక్, ఆర్ఐ వెంకటేశ్వర్లుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో సరైన వర్షపాతం లేక రైతులు




అప్పులు, వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు, వడ్డీ వ్యాపారులు బకాయిల కోసం ఒత్తిడి చేస్తున్నారని, ఈ పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కోరారు. మండలంలో వెంటనే అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని, పంట నష్టపోయిన రైతుల రుణాలను వడ్డీ లేకుండా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బోరుబావులకు 16 గంటల షనాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని, మోటార్లకు అధిక విద్యుత్ బిల్లులు వేయకుండా చూడాలని, రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందించాలని, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 చొప్పున 200 రోజులు పని కల్పించి ఆ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఏటా ఇస్తామన్న రూ.12 వేల సాయాన్ని బకాయిలతో సహా రూ.36 వేలు అందించాలని, బ్యాంకు రుణాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాందాస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్నపాలెం అంగన్వాడి కేంద్రంలో ఆరడుగుల కొండచిలువ కలకలం

**త్రుటిలో తప్పిన పెను ప్రమాదం**

**ఆందోళన చెందిన చిన్నారులు**

**అంగనవాడి కేంద్రాలను గాలికి వదిలేసిన...అధికారులు**

**ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్లు మరియు ఆయా ల పోస్ట్ ల కు ఆన్లైన్ చేసుకున్న సర్టిఫికెట్లుల వెరిఫికేషన్ లో అధికారులు బిజీ....బిజీ**

**అంగన్వాడి కేంద్రాలు ఆగమయితున్న పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తుల ఆరోపణలు**

**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఆరుడుగుల భారీ కొండ చిలువ అంగన్వాడీ కేన్ద్రం లో కలకలం రేపిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలలోనికి వెళితే చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రనీ కి



చేరుకునే అందుకు ప్రహరీ గోడ దాటి వచ్చిన కొండ చిలువ బుసలు కొట్టుకుంటూ భయాందోళన సృష్టించటంతో అప్పటికే అక్కడికి చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు చేరుకోవడంతో ఆ భారీ కొండ శిలువను చూసిన ఒక్కసారిగా భయ ఆందోళనకి గురైనారు వెంటనే కొందరి సాయంతో ఆ భారీ కొండచిలువను హతమార్చ్నడ తోపెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు .భారీ కొండచిలువ రావడానికి ప్రధాన కారణం అంగన్వాడి కేంద్రానికి చుట్టుప్రక్కల చెత్త చెదారం పేరుకు పోవడమే ప్రధాన కార్నణ తో పాటు ప్రక్కనే మామిడి తోట ఉండటంతో దానిలో భారీగా చెత్త పెరగడం అది కూడా ఒక ప్రధాన కారణమే అంటూ పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యమైనది అంగన్వాడి కేంద్రాలను సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో భారీ కొండ సిలువలు అంగన్వాడీ కేంద్రాలలో విష సర్పాలు తలదాచుకుంటున్నాయని పలువురు చిన్నారుల తల్లిదండ్రులు అంగనవాడి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ భారీ కొండ చిలువ చూశారు కాబట్టి సరిపోయింది అదే కొండచిలువ చిన్నారులను కాటేచిజరగకూడని దారుణం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను చిన్నారి తల్లిదండ్రులు పలువురు ప్రశ్నించారు .అంగన్వాడీ కేంద్రాలన్నీ ఆగం ఆగం అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు అది నిజము అని తెలిపేలా ఆ అంగన్వాడి టీచర్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకుంటున్న పట్టించుకోవడం లేదంటూ తెలపడంతో అక్కడున్న అందరూ ఆశ్చర్యపోయారు .అంగన్వాడీ ప్రధాన కార్యాలయం కుతవేటు దూరములోనే ఉన్న కేంద్రాన్ని పట్టించుకోవడం లేదంటే మూడు మండలాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాల పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉన్నాయో అంటూ మండలంలో బలంగా ఆరోపణలు వినబడుచున్నాయి. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లు మరియు ఆయా పోస్ట్ భర్తీ చేసేందుకు ఆదేశించడంతో సంబంధిత అధికారులు అందరూ అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ గాలికి వదిలేసి ఆ పోస్టులకు ఆన్లైన్ చేసుకున్న సర్టిఫికెట్లు వెరిఫికేషన్ లో బిజీ బిజీగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలపై నిగా పెట్టి చిన్నారుల చదువుకుంటున్న అంగన్వాడి కేంద్రంలకు విశ్వసర్పాలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి లాభాల వాటా బోనస్ వెంటనే చెల్లించాలి

**పీవీకే లో విశ్వకర్మ జయంతి..**

**సర్ఫేస్ ఉద్యోగాల కౌన్సిలింగ్ నిర్వహించాలి..**

**ఏబికేఎంఎస్-బిఎంఎస్ డిమాండ్**

**రుద్రంపూర్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

సింగరేణి 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికేఎంఎస్-బిఎంఎస్) డిమాండ్ చేసింది. అలాగే కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ ఉద్యోగాల కోసం ఇప్పటికే జారీ చేసిన కౌన్సిలింగ్



సర్క్యులర్ ప్రకారం వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరింది. విశ్వకర్మ జయంతి సందర్భంగా బీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా పీవీకే-5 ఇన్‌క్లైన్, కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్, బీఎంఎస్ కార్యాలయం వద్ద వేడుకలు నిర్వహించారు. పీవీకే-5 ఇన్‌క్లైన్‌లో ధారావత్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏబికేఎంఎస్-బిఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడారు. కార్మికుల శ్రమ, నైపుణ్యానికి ప్రతీకగా విశ్వకర్మ భగవాన్‌ను స్మరించుకోవడం గర్వకారణమన్నారు. సింగరేణిలో సర్ఫేస్ కౌన్సిలింగ్ ప్రక్రియను రాజకీయ ఒత్తిళ్ల కారణంగా నిలిపివేస్తే కార్మికులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సంస్థలో రాజకీయ జోక్యం తగ్గించి సింగరేణి ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ పవన్‌కుమార్, జి.వి. కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, బి. రాంసింగ్, శైలేష్ కిరణ్, గంధం సతీష్, బి. రాజేష్, ఆత్రేయ, సుధాకర్, దినేష్, బి. భీమ, భూపతిరాజు, వీరకుమార్, సంగం చందర్, నాగప్రసాద్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి

**అక్రమాలు అరికట్టి పారదర్శకంగా పంపిణీ చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం**

**ములకలపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**



మండలంలో నెలకొన్న యూరియా కొరతను వెంటనే నివారించి రైతులకు నిత్యం ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి రవికుమార్‌కు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వూకంటి రవికుమార్ మాట్లాడుతూ యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆన్‌లైన్ యాప్ విధానం సరిగా అర్థం కాక చదువురాని రైతులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. పంట ఎదిగే కీలక సమయంలో యూరియా కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, కొందరు రైతులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. సకాలంలో యూరియా అందకపోతే పంట దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా మండలంలో తగినంత యూరియా నిల్వలు ఉంచాలని, పంపిణీ ప్రక్రియపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా రైతులకు ఎరువులు అందించాలని కోరారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి యూరియా కొరతను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు తన్నీరు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ నల్లమోతు జగదీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బింగి శేషగిరి, రైతులు ముదిగొండ వెంకన్న, గోపగాని లక్ష్మీ ్మనరసయ్య, గుమ్మడి దేవస్వామి, తానం ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# యూపీఐ లావాదేవీలపై పన్నును ఎత్తివేయాలి

**ములకలపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

యూపీఐ లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం విధించిన పన్నులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్ చేసింది. ఆన్‌లైన్ చెల్లింపులను మునుపటిలాగే సరళతరం చేయాలని కోరుతూ శుక్రవారం ములకలపల్లి మండల కేంద్రంలో పార్టీ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష ్మణ్, మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపులు సాధారణ ప్రజలకు ఉచితంగా ఉంటాయనే నమ్మకాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఆరోపించారు. మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) పేరుతో పన్నుల భారం మోపడం వల్ల చివరకు ఆ భారం వినియోగదారులపైనే పడుతుందని అన్నారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో డిజిటల్ లావాదేవీలపై అదనపు భారం మోపడం సరికాదన్నారు. యూపీఐ లావాదేవీలపై పన్నులను తక్షణమే రద్దు చేసి ప్రజలకు డిజిటల్ చెల్లింపులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు, కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు నూపా సరోజిని, రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్రగొర్ల రామారావు, నాయకులు కోర్సా ఆదిలక్ష్మి ్మ, మీడియం వసంత, వేలకం కన్నయ్య, సోడే అనురాధ, గుర్రం లక్ష్మి ్మ, రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.



# యూపీఐ లావాదేవీల పన్నును ఎత్తివేయాలని మాస్ లైన్ ఆందోళన

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:




కేంద్ర ప్రభుత్వం యూపీఐ లావాదేవీలపై విధించిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ పన్నును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ మాట్లాడుతూ దేశంలో డిజిటల్ విప్లవానికి మారుపేరుగా నిలిచిన యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ చెల్లింపుల సేవలు ఎప్పట్లాగానే సాధారణ ప్రజలకు పూర్తి ఉచితంగా ఉంటాయని భావిస్తున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం అమెరికా ప్రయోజనాల కోసం పన్ను విధించే పద్ధతిని తీసుకొచ్చిందని ఆరోపించారు. సాధారణ ప్రజలకు డిజిటల్ పేమెంట్ సేవలు ఉచితంగా ఉంటాయంటూ వాణిజ్య లావాదేవీల సైతం చాలా తక్కువ పన్ను విదిస్తున్నామనే కేంద్ర ప్రభుత్వ వాదన సరికాదని అన్నారు. తక్షణమే ఆన్లైన్ లావాదేవీల సేవలపై కేంద్రం విధించిన పన్నులను ఎత్తివేసి మరింత సరళంగా ఆన్లైన్ చెల్లింపులు జరిగేటట్లు చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుల ఏదులాపురం గోపాలరావు, రాజశేఖర్, తోటకూరి నరేష్,వెంకన్న, సిద్దు, భద్రు, దీప్లా, కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకలు

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## వెయ్యి మందికి అన్నదానం

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

దైవశిల్పి శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని లక్ష్మీ మ్రదేవిపల్లిలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ మహాయజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెద్దోజు నాగాచార్యులు, అరిగే శశాంకాచార్యుల ఆధ్వర్యంలో హోమం, మహాగణపతి పూజ, మండపారాధన, మహానైవేద్యం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సృష్టి నిర్మాణానికి ఆద్యుడు, శిల్పకళలకు మూలపురుషుడు విశ్వకర్మ భగవాన్ అని అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానాన్ని కొత్వాల దంపతులు ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కాపర్తి వెంకటాచారి, నాంపల్లి వేణుగోపాలాచారి, జుజ్జూరి ప్రభాకరాచారి, గోల్డ్ రవి, మోగిలోజు సీతారామాచారి, కాసర్ల రామారావు, చింతా నాగరాజు, దారా చిరంజీవి, కొమర్రాజు విజయ్, సాంబయ్య, ధనలక్ష్మి మ్మ, గోల్డ్ రాము, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బూర్గంపహాడ్ మండల పీఆర్టీయూ టీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:





బూర్గంపహాడ్ మండల పీఆర్టీయూటీఎస్ శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా భూక్య మాన్సింగ్, ప్రధాన కార్యదర్శిగా సపావట్ జగన్ ఎన్నికయ్యారు. మండల సహాధ్యక్షులుగా మరింగంటి సత్యనారాయణ, బోడ మధు, మహిళా సహాధ్యక్షులుగా ఎన్. శారద, జె. ఉమ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎస్. కోటేశ్వరరావు, ఎం. అప్పాజీ, మహిళా ఉపాధ్యక్షులుగా ఎస్. సత్యశీల, బి. శ్రీదేవి బాధ్యతలు చేపట్టారు. మండల కార్యదర్శులుగా పి. శ్రీనివాసరావు, టి. శ్రీకాంత్, టి. వీరేశం, మహిళా కార్యదర్శులుగా ఎ. శైలజ, టి. కమల, కె. లక్ష్మీ మ్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్టీయూటీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నరసయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సహాధ్యక్షుడు భాస్కర్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ బలోపేతానికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు బాబురావు, చందు, కిషన్‌రావు, మోహన్, రామారావు, ఈశ్వర్, సైదులు, దేశియా, మంగయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టి జాబితా నుండి లంబాడాలను తొలగించాలి

## ఆదివాసిల సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ధర్నా

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 18)

ఉన్నత వర్గాలైన లంబాడాలను అన్ నోటిఫైడ్ ట్రైబ్స్ గా చేర్చడమే కాకుండా వారికి నిధులిచ్చి 50సంవత్సరాలపండుగ జరుపుకోండి అని రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలకటం అనేది ఆదిమ జాతులను అణగద్రొక్కి వారి వనరులనుదోచుకోవటానికి అనుమతి ఇచ్చినట్లుగా ఉందని ఎస్టీ జాబితా నుండి లంబాడాలని తొలగించాలంటూ ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ములక పాడు సెంటర్ వద్ద ప్రధాన రహదారి పై శుక్రవారం ధర్నా చేశారు లంబాడాలను వెంటనే ఎస్.టి.జాబితానుండి తొలగించాలని జీ.వో నెంబర్ 3ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదివాసులకు అనుకూలంగా సుప్రీంకోర్టు లో పిటీషన్ వేయాలని వారు డిమాండ్ చేశారు హైదరాబాద్ నడిబొడ్డున లంబాడా జాతులను తొలగించాలని ధర్నా నిర్వహిస్తూ నిరసనలు తెలుపుతున్న ఆదివాసి నాయకులకు సంఘీభావంగా మండలకేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక గౌరవ అధ్యక్షుడు కొమురం దామోదర రావు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంజా శ్రీ నివాస్ రావు ఆదివాసీ సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు సర్పంచులు కుర్సంరవి కల్లూరి ఆదినారాయణ సంక్షేమ పరిషత్ మహిళా నాయకురాలు బూటారి నాగమణి నాయకులు అపకా రమేష్ సోందె నరసింహారావు కల్లూరి బాజాలు సోందె చిట్టిబాబు కల్లూరి మూగ రాజు కొమరం జంపన్న తదితరులు పాల్గొన్నారు




# నోటీసుల విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలి

## ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా జారీ చేసిన నోటీసుల విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎన్నికల నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం లక్ష్మీ మ్రదేవిపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి తనిఖీ చేశారు.



ఓటర్ల నుంచి అందిన దరఖాస్తులు, జారీ చేసిన నోటీసులు, వాటిపై చేపడుతున్న విచారణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నోటీసులకు సంబంధించిన విచారణను క్షేత్రస్థాయిలో సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఓటర్ల వివరాలను నిర్ధారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో తప్పులకు తావులేకుండా బూత్ స్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భవానీ ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నగేష్, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రామప్ప శిల్పకళా వైభవానికి విదేశీ ప్రతినిధుల ప్రశంసలు

## టర్కీ దేశ ప్రతినిధులతో కలిసి రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

విదేశీ ప్రతినిధుల పర్యటనలో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి శుక్రవారం ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన చారిత్రక రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఆయన వెంట టర్కీ దేశానికి చెందిన అక్కడి ఉపాద్యాయ సంఘం ఎగిటిం బీర్ సేన్ ప్రతినిధులు, మెసూత్ ఒమర్, నూరుల్లా ఏఐఎఫ్టీవో అధ్యక్షులు డా అశ్విన్ కుమార్, సెక్రెటరీ జనరల్ శ్రీరోజ్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, మహిళా ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈఓ ఇమ్మడి భాస్కర్ ఏమ్మెల్సీ, విదేశీ ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. రామప్ప దేవాలయంలోని అద్భుతమైన శిల్పకళ, కాకతీయుల నిర్మాణ నైపుణ్యం, శిల్ప సంపదను విదేశీ ప్రతినిధులు ఆసక్తిగా తిలకించారు. దేవాలయంలోని ప్రతి శిల్పం వెనుక ఉన్న కళా నైపుణ్యాన్ని చూసి వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. కాకతీయుల కళా వైభవాన్ని, ఆనాటి శిల్పుల ప్రతిభను వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి స్వయంగా వారికి రామప్ప దేవాలయ విశిష్టతలను వివరించారు. ముఖ్యంగా రామప్ప దేవాలయ నిర్మాణంలో వినియోగించిన తేలికపాటి ఇటుకల ప్రత్యేకతను విదేశీ ప్రతినిధులకు ప్రత్యక్షంగా చూపించారు. నీటిలో ఉంచినప్పుడు తేలియాడే లక్షణం కలిగిన ఆ ఇటుకల తయారీ విధానం, వాటి ప్రత్యేకత గురించి వివరించడంతో విదేశీ ప్రతినిధులు ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ రామప్ప దేవాలయ చరిత్ర, కాకతీయ రాజుల వైభవం, దేవాలయంలోని వివిధ శిల్పాల విశిష్టత, వాటి వెనుక ఉన్న కళాత్మకతను ఒక్కొక్క అంశం వివరించారు. ఆయన వివరణను విదేశీ ప్రతినిధులు ఎంతో ఆసక్తిగా ఆలకించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకర భిక్షం గౌడ్, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు వంగం మహేంద్ర రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు వేమ్ యాకూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, రేగూరి సుభాకర్ రెడ్డి , దేవులపల్లి సర్యనారాయణ. అడిచెర్ల రాజయ్య, బోంతల కమలాకర్, కనతల నాగేశ్వరరావు, పాద్య తులసీరాంతో పాటు డిప్యూటీ తహసీల్దార్ భవానిప్రసాద్, ఏస్సై సతీష్, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలిసులు అరుణ్, దశరథ్, శ్రీకాంత్, రెవిన్యూ, పోలీస్, దేవాధాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

